ఈనాడు ఆదిలాబాద్

ఆదివారం 27 ఆగస్టు 2017 | 16 పేజీలు

కరిగిపోతున్న గుట్టలు..

- ప్రభుత్వ, అటవీభూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు
- వృక్షాలనూ మింగుతున్న ఘనులు
- రూ. కోట్లల్లో నేతల అక్రమ వ్యాపారం



ఈనాడు-ఆదిలాబాద్

ఈనాడు పరిశీలన

అక్రమార్కుల చేతిలో కొండలు, గుట్టలు కరిగిపోతున్నాయి. అక్రమార్జన కోసం భారీగా తవ్వకాలు చేపడుతున్నారు. వీటి తవ్వకాలతో వందల ఏళ్లనాటి ప్రకృతి అందాలు కనుమరుగవుతున్నాయి. భారీ వృక్షాలు సైతం నేలకు ఒరుగుతున్నాయి. పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం హరితహారం పేరుతో భారీగా మొక్కలు నాటుతూ వాటిని కాపాడటానికి తీవ్రంగా ప్రయత్నిస్తుండగా.. మరో వైపు దశాబ్దాల నాటి వృక్షాలు, చెట్లను పొక్లెయిన్, జేసీబీ గుణపాలతో పెకిలించేస్తున్నారు. అడిగేవాళ్లే లేకపోవడంతో చోటామోటా నేతలు, కొందరు సర్పంచులు కలిసి ఏళ్లతరబడి మొరం వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో అనుమతులు లేకుండా అడ్డగోలుగా మొరం తవ్వకాలు జరుపుతున్నారు. అనుమతులు లేకపోవడంతో కనీసం రాయల్టీ (మిగతా 7లో)



❑ ఇది బోథ్ మండలం జీడిపల్లి సమీపంలోనిది. చెట్టు వేర్లు బయటకు వచ్చేవరకు తవ్వకాలు జరిపి మొరం తరలించుకుపోయారు. వేర్లకు బలం లేకపోవడం వల్ల చిన్నపాటి గాలివచ్చినా ఈ వృక్షం పడిపోయే ప్రమాదం ఉంది. ఓ వైపు మొక్కలు నాటి పెంచడానికి నానా తంటాలు పడుతుంటే.. మరో వైపు ఏళ్లతరబడి పెరిగిన చెట్లను ఇలా నేలపాలు చేస్తున్నారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టి సోనాల రహదారులకు వాడుతున్నారు. కుచలాపూర్‌లో కూడా తవ్వి ఆ గ్రామ అవసరాలతో పాటు పిప్పల్‌ధరకి మొరాన్ని తరలిస్తున్నారు. ధన్నూర్‌లో తవ్వి అక్కడి నుంచి ధన్నూర్, అంధూర్‌లలోని రహదారి పనులకు వాడుతున్నారు. ఇలా మండలంలో దాదాపు వంద ట్రాక్టర్లకు పైగా ఇదే పనికోసం వినియోగిస్తున్నారు.



గణేశ్ మహరాజ్‌కీ జై..

ఆదిలాబాద్ జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బాజాభజంత్రీల మధ్య నృత్యాలు, కేరింతల మధ్య గణనాథులను మండపాల వరకు ఊరేగించారు. భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలో మంత్రి జోగు రామన్న వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. (వివరాలు 3లో)



రూ. కోటి.. లూటీ!

- 'ఉపాధి'లో సాగిన అక్రమాల పర్వం
- సొమ్ము రికవరీ చేయడంలో మీనమేషాలు
- త్వరలో విచారణ చేపట్టనున్న ప్రత్యేక బృందం

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే

ఉపాధిహామీ పథకం కొందరు పేదలకు కూలీ కల్పించేందుకు వరంలా మారింది. ఇదే అదనుగా సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులకు జేబులు నింపేందుకు సైతం ఉపయోగపడుతోంది. ఉపాధిహామీలో అక్రమాలు అంతులేని తంతుగా మారుతున్నాయి. కష్టపడి పనిచేసిన కూలీలకు ఇచ్చేది అరకొరగా ఉంటే ఈ పనులను పర్యవేక్షించే సిబ్బంది అందినకాడికి దండుకుంటున్నారు. ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.కోటికిపైగానే దుర్వినియోగమైనట్లు సామాజిక తనిఖీల్లో తేటతెల్లమైంది.

ఇందుకు బాధ్యులైన వారిపై మాత్రం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. అక్రమార్కులు మింగేసిన సొమ్ములో కేవలం కొంత మాత్రమే రికవరీ చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారు.

★ జిల్లావ్యాప్తంగా నిధులు దుర్వినియోగం చేసిన వారు:	1664
★ పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు దుర్వినియోగమైన నిధులు:	రూ. 1.35 కోట్లు
★ దుర్వినియోగమైన నిధుల నుంచి రికవరీ చేసింది:	రూ. 41.88 లక్షలు
★ రికవరీ చేయాల్సిన సొమ్ము:	రూ. 94.11 లక్షలు



తాంసి మండలంలో పనులు చేస్తున్న ఉపాధిహామీ కూలీలు (పాతచిత్రం)

ఈ పథకంలో అక్రమాలు జరిగాయని నిరూపణ అయినప్పటికీ.. సొమ్ము (మిగతా 7లో)

★ తలమడుగు మండలంలో ఏడాది క్రితం రాష్ట్ర బృందం సభ్యులు నిర్వహించిన సామాజిక తనిఖీలో భాగంగా రూ.2 లక్షల వరకు నిధులు దుర్వినియోగమైనట్లు గుర్తించారు. ఒక సాంకేతిక సహాయకుడిని కూడా విధుల నుంచి తొలగించారు.

పట్టాలపై కొత్త ముద్ర!



- తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోకి జిల్లా డిగ్రీ కళాశాలలు
- తగ్గనున్న దూరభారం
- ఈ ఏడాది నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం



నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయం

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయంతో జిల్లా విద్యార్థులకు ఉన్న అనుబంధం తెగిపోనుంది. ఇక నుంచి డిగ్రీ, పీజీ పట్టాలపై కాకతీయ విశ్వవిద్యాలయం స్థానంలో నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయం ముద్రపడనుంది. రాష్ట్రంలో జిల్లాల విభజన నేపథ్యంలో ఈ మార్పు అనివార్యమవుతోంది. తాజాగా ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలను తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకొస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచే వీటిని అమలు చేసే దిశగా అడుగులు (మిగతా 7లో)

పురుగులమందు తాగి విద్యార్థిని ఆత్మహత్య

సారంగాపూర్, న్యూస్‌టుడే: మండలంలోని రవీంద్రనగర్ గ్రామానికి చెందిన పవార్ అశ్విని(11) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్విని స్వర్ణలోని ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి చదువు తోంది. ఇటీవలే గ్రామంలో నిర్వహించే తీజ్ పండగకు ఇంటికి వచ్చింది. పండగా పూర్తయి నాలుగైదు రోజులు గడిచినా అశ్విని పాఠశాలకు వెళ్లకపోవడంతో తల్లి గుంపా మందలించింది. దీంతో మన స్తాపం చెందిన అశ్విని ఇంట్లో నిల్వ ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్సై ఎం.రవీందర్ తెలిపారు.


విద్యార్థిని అశ్విని మృతదేహం

అస్వస్థతకు గురైన రైతు మృతి

పల్లి(కుభీరు), న్యూస్‌టుడే: వ్యవసాయ క్షేత్రంలో పత్తిపంటకు పురుగుల మందు పిచికారి చేసి అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ తనువు చాలించిన సంఘటన కుభీరు మండలంలోని పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని పల్లి గ్రామానికి చెందిన అల్లోత్తు రాములు(54) అనే రైతు ఈనెల 23న పంటచేనులో పత్తిపంటకు పురుగుల మందు పిచికారీ చేయటానికి తమ్ముడు లస్కన్న, కుమారుడు రాజుతో వెళ్లారు. దినమంతా పత్తికి పురుగుమందు పిచికారి చేశారు. సాయంత్రం పంటచేలో తలతిప్పుతుందని తమ్ముడు లస్కన్న చెప్పారు. ఇంటికి రాగానే వాంతులు, విరేచనాలు అయ్యాయి. కుటుంబసభ్యులు ముందుగా స్థానిక వైద్యుని వద్ద చికిత్సలు చేయించారు. అప్పటికి నిరసనగానే ఉండటంతో 24వ తేదీన అతన్ని భైంసా పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రి రెండు రోజులు చికిత్స చేయిస్తుండగా శనివారం మధ్యాహ్నం మృతిచెందారు. మృతి కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహానికి శవపరీక్షలు చేయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె. రమేశ్ తెలిపారు.


మృతిచెందిన రైతు రాములు

ప్రాణం తీసిన అజాగ్రత్త

పురుగుల మందు ప్రభావంతో వ్యక్తి మృతి

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: పత్తి చేనుకు పురుగుల మందు పిచికారి చేయడంలో అజాగ్రత్త వ్యక్తి ప్రాణాలను బలిగొంది. ఎస్సై బి.సమ్మయ్య తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మిట్ట పల్లి గ్రామానికి చెందిన రామిల్ల లింగయ్య(42) గ్రామంలోని తమ సొంత పత్తి చేనులో పురుగుల మందు పిచికారి చేశారు. మద్యం మత్తులో ఉన్న లింగయ్య పిచికారి సమయంలో ముఖానికి గుడ్డ కట్టుకోకపోవడంతో దాని ప్రభావానికి గురయ్యాడు. చేను నుంచి ఇంటికి వచ్చిన లింగయ్య పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు లింగయ్య మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మృతుడు లింగయ్య

అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఒకరి మృతి

లింగాపూర్ (సిర్పూర్(యు)), న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన జాదవ్ విజేష్ గురువారం రాత్రి పురుగుల మందు తాగి మృతి చెందినట్లుగా కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. విజేష్ కూతురి వివాహానికి డబ్బులు సంపాదించడానికి గతేడాది దుబాయ్‌కు వెళ్లాడు. పర్యాటక వీసాతో వచ్చినట్లు గుర్తించిన అక్కడి అధికారులు నాలుగు నెలల క్రితం తిప్పి పంపించారు. చేసిన అప్పు ఎలా చెల్లించాలనే దిగులుతో గురువారం రాత్రి పురుగుల మందు తాగినట్లు తెలిపారు. గమనించిన వెంటనే ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెందారన్నారు. ఆయనకు భార్య బుల్లిబాయి, ముగ్గురు ఆడపిల్లలు, కొడుకు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లింగాపూర్ ఏఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.


జాదవ్ విజేష్ మృతదేహం

తప్పిన పెను ప్రమాదం

నేరడిగొండ, న్యూస్‌టుడే: మండలంలోని వడూర్ గ్రామ సమీపంలో రాజేశ్వరకుంట (అలుగు)లో ఎడ్లబండిపై నుంచి వాగులో పడి వృద్ధురాలికి గాయాలయ్యాయి. శుక్రవారం బూరిబాయి నిజామాబాద్‌లో నివసించే తన కుమారుడి ఇంటి నుంచి దంపాతాండలో నివసించే కుమారులను చూడడానికి ఎడ్లబండిలో వెళ్తున్నారు. వడూర్ గ్రామసమీపంలోని రాజేశ్వర కుంట(అలుగు)వద్ద బండి బోల్తాపడింది. బురిబాయి వాగులో కొట్టుకుపోయి కొమ్మసహాయంతో ప్రమాదం నుంచి బయట పడింది. దంపాతాండ వెళ్లే రహదారిపై వంతెన లేకపోవడంతోనే అలుగు గుండా వెళ్లి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు వాపోయారు. గతంలోనూ పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోయారు. అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు పేర్కొన్నారు.

చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

భైంసా గ్రామీణం, న్యూస్‌టుడే: చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని దేగాంలో శనివారం చోటుచేసుకుంది. భైంసా గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ముథోల్ మండలంలోని రాంటెక్ గ్రామానికి చెందిన తిమ్ములొల్ల మారుతి(70) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వ్యాధి నయమవక మనస్తాపానికి గురయ్యాడు. దేగాం గ్రామ శివారులోని కుంట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడి కుమారుడు భూమన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

స్నానానికి వెళ్లి మృత్యుఒడిలోకి

క్వారీ నీటి కుంటలో మునిగి బాలుడి దుర్మరణం

నేరడిగొండ, న్యూస్‌టుడే: వారు పశువుల కాపరులు. సరదాగా స్నానం చేయడానికి క్వారీ కుంట వద్దకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండటంతో ప్రమాదవశాత్తు అందులో మునిగి బాలుడు దుర్మరణంపాలైన ఘటన నేరడిగొండ మండలం నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన సాబ్లె సుశియ బాయి చత్తర్‌సింగ్ దంపతుల కుమారుడు సాబ్లె విజయ్‌కుమార్(13), బర్దావల్ రవీందర్ పశువులు మేపుతున్నారు. విజయ్‌కుమార్ సరదాగా సమీపంలో ఉన్న కేఎన్ఆర్ క్వారీ నీటికుంటలో స్నానం చేయడానికి దిగాడు. కుంటలో స్నానం చేస్తుండగా లోతు తెలియక లోపలికి వెళ్లాడు. అక్కడ లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక విజయ్‌కుమార్ క్వారీకుంటలో మునిగిపోయాడు. గమనించిన రవీందర్ గ్రామస్థులకు సమాచారం అందించాడు. వెంటనే గ్రామస్థులు క్వారీకుంటలో వెతుకగా వర్షంతో ఆటంకం ఏర్పడింది. అక్కడే ఉన్న ఎస్సై కుంటాల నుండి గజ ఈతగాళ్లను తెప్పించి గాలింపు చర్యలు చేపట్టి బాలుడి మృతదేహాన్ని బయటకు తీయించాడు. కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబానికి కేఎన్ఆర్ యాజమాన్యం రూ. 2 లక్షల పరిహారం అందిస్తామన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.


విజయ్‌కుమార్(పాతచిత్రం)


బాలుడు మృతి చెందిన కేఎన్ఆర్ క్వారీ ఇదే

జునానా అడవులలో పులి మృతి

బల్లార్ష, న్యూస్‌టుడే: చంద్రపూర్ తాలూకా చిచ్పల్లి అడవులలోని జునానా లోని కక్ష నెం 471లో శనివారం పులి మృతదేహాన్ని అటవీ అధికారులు కనుగొన్నారు. చంద్రపూర్ జిల్లాలో పులుల సంరక్షణ కేంద్రంగా పేరుగాంచిన తాడోబా అభయారణ్యాలలో పులుల సంఖ్య పెరుగుతుందని అటవీ అధికారులు ప్రకటిస్తున్నారు. మరో పక్క పులుల మరణాలు అధికంగానే నమోదవుతున్నాయి. జునానా అడవులలో ఉదయం గస్తీ తిరుగుతున్న అటవీశాఖ అభివృద్ధి మండలి అటవీ గార్డులకు చనిపోయిన పులి కనబడటంతో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి మృతదేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు. ఈ పులి వయసు రెండు సంవత్సరాలు ఉంటుందని, మగపులిగా గుర్తించినట్లు అధికారులు ప్రకటించారు. పులి శరీరం మీద గాట్లను బట్టి రెండు పులుల మధ్య జరిగిన పోట్లాటలో పులి మృత్యువాత పడి ఉంటుందని అధికారులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం యఫ్‌డీసీఎం అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించినా వారు స్పందించలేదు.


మృతి చెందిన పులి

'గిరి' ఉత్సవాలను విజయవంతం చేయాలి

సహాయ పాలనాధికారి గోపి

ఉట్నూరు: ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గిరిజన ఉత్సవాలను విజయవంతం చేయాలని సహాయ పాలనాధికారి గోపి అన్నారు. వచ్చే నెలలో నిర్వహించతలపెట్టిన గిరి ఉత్సవాలపై ఆయన శనివారం ఉట్నూరు ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంఘాలు, ఐటీడీఏ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయనతోపాటు ఆదిమ గిరిజన సంక్షేమ, సలహా కమిటీ ఛైర్మన్ కనక లక్కేరావు, జిల్లా గ్రంథాలయాల ఛైర్మన్ కనక యాదవ్‌రావు, ఆర్‌టీఓ విద్యాసాగర్, ఏపీఓ జనరల్ కుడ్మ నాగోరావు, ఐటీడీఏ డీడీ పోచం ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. సహాయ పాలనాధికారి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గిరిజనులు ఈ గిరి ఉత్సవాలలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గిరిజన తెగ నుంచి 100 మంది కళాకారులు హాజరై తమ సంస్కృతి, సాంప్రదాయాలను వివరిస్తూ ప్రదర్శనలివ్వాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించే స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏటీడబ్ల్యూఏసీ ఛైర్మన్ కనక లక్కేరావు మాట్లాడుతూ అందరు కలిసికట్టుగా సమన్వయంతో గిరిజన ఉత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ మెస్రం మనోహర్, గిసంత ఈఈ రమేష్, ఏపీడీ రామకృష్ణ, ఏఓ భీము, సర్పంచులు బొంత ఆశారెడ్డి, మర్సుకోల తిరుపతి, జైనూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సెడ్మకి సీతారామ్ ఆదివాసీ, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రహదారి కోసం ఆందోళన

పాలనాప్రాంగణం: పట్టణ శివారులోని రైల్వే లోలెవల్ వంతెన వద్ద గుంతలుగా మారిన రహదారిని బాగు చేయాలని, లేదంటే పాత దారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పలు కాలనీవాసులు శనివారం ఆందోళనకు దిగారు. వంతెన సమీపంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. వాహనాలు అడ్డుకున్నారు. తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రహదారికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన విరమించాలని కోరారు. రైల్వే అధికారులు వచ్చేదాకా ఆందోళన విరమించమని ఆందోళనకారులు తేల్చిచెప్పారు. పోలీసులు ప్రయత్నించిన రైల్వే అధికారులు స్పందించకపోవడంతో.. చేసేదేమిలేక ఆందోళన విరమించారు. కాలనీవాసులు ఆశన్న, బొంగరి స్వామి, రవి, అహ్మద్‌లు మాట్లాడుతూ మహాలక్ష్మివాడ, చిలుకూరిలక్ష్మీనగర్, తాటిగూడ, క్రాంతినగర్ తదితర కాలనీలకు గతంలో ఉన్న రహదారిని రైల్వే అధికారులు మూసివేసి లోలెవల్ వంతెన నిర్మించారన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి వంతెన వద్ద రోడ్డు పెద్దపెద్ద గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. రాత్రిపూట గుంతల గుండా వెళ్లాలంటే భయపడుతున్నామని పేర్కొన్నారు. రైల్వేఅధికారులకు ఎన్నిమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. పాత రహదారిని పునరుద్ధరించాలని, గుంతలు పూడ్చి రహదారిని బాగు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు.


రైల్వేలోలెవల్ వంతెన వద్ద గుమిగూడిన కాలనీవాసులు

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

నార్నూర్: వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గాదిగూడ మండలంలో చోటు చేసుకొంది. ఇన్‌ఛార్జి ఎస్ఐ శ్రీకాంత్ వివరాల ప్రకారం గాదిగూడ మండలంలోని బొద్దిగూడకు చెందిన రాథోడ్ అనిత(24) శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగింది. భర్త గణేష్, అత్త జీవంతబాయి, మరిది సురేష్ కొన్నాళ్లుగా వరకట్నం తీసుకొని రావాలని వేధిస్తుండడంతో ఆమె వేధింపులను భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. మృత్యురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలోని అంజి క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం వినాయక ఉత్సవాల సందర్భంగా పూజ సామగ్రి కోసం ద్విచక్ర వాహనంపై గావాలే కిషన్, ధన్‌రాజ్ మండలకేంద్రానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో కారు ఢీకొనడంతో కిషన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ధన్‌రాజ్ కాలుకు దెబ్బ తగిలింది. వీరిని ప్రథమ చికిత్స చేసి రిమ్స్‌కు తరలించారు.


గాయాలైన గావాలే కిషన్

ఆటో బోల్తా: ఏడుగురికి గాయాలు

నేరడిగొండ, న్యూస్‌టుడే: నేరడిగొండ పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం ఆటో బోల్తా పడిన ప్రమాదంలో ఏడుగురికి గాయాలయ్యాయి. స్థానికులు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కుంటాల నుంచి నేరడిగొండకు ప్రయాణికులను తీసుకొస్తున్న ఆటోనంబరు (టీఎస్16యూఏ2824) నేరడిగొండ పోలీస్ స్టేషన్ సమీపంలో ఆటో చోదకుడు అతివేగంగా నడపడంతో అదుపు తప్పి బోల్తాపడినట్లు తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న బుగ్గారాం గ్రామానికి చెందిన రాథోడ్ లక్ష్మణ్, చంద్రాపూర్‌కు చెందిన రాథోడ్ శీలాబాయిలకు తీవ్రగాయాలయ్యాయి. బుగ్గారానికి చెందిన రాథోడ్ తుకారాం, రాథోడ్ రాథోడ్ ప్రేమ, పట్‌పటి తాండకు చెందిన జాదవ్ ప్రవీన్, జాదవ్ గజానంద్, చంద్రాపూర్ గ్రామానికి చెందిన అంకుశ్‌లకు స్వల్పగాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.




అపస్మారకస్థితిలో పడి ఉన్న రాథోడ్ శీలాబాయి, రాథోడ్ లక్ష్మణ్


ప్రమాదంలో నుజ్జునుజ్జైన ఆటో


పద్మశాలీ భవనం సమీపంలోని బాహుబలి గణపతి


బొక్కలగూడలో రక్తదానం చేస్తున్న వినాయకుడు


ఖానాపూర్‌లో అమ్మఒడిలో గణపతి


తిర్పెల్లిలో లింగాల గణపయ్య

ఉండ్రాలయ్యా.. దండాలయ్యా



బ్రస్సెల్స్‌లో పిండి వినాయకుడిని తయారు చేసి ప్రతిష్ఠించిన సాయిప్రసాద్, అనుషా దంపతులు


శాంతినగర్‌రోడ్‌లో ఎలుకతో చెస్ ఆడుతున్న వినాయకుడు


రాణిసతీజ రోడ్‌లో రైతుకు దారి చూపుతున్న వినాయకుడు

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం గణపయ్యకు ఘనంగా స్వాగతం పలికారు. బాజాభజంత్రిల నడుమ నృత్యాలు, కేరింతలతో ఊరేగించారు. ఈ సారి మట్టి గణపతులను ప్రతిష్ఠించేందుకు ప్రజలు ఉత్సాహం చూపారు. మంత్రి జోగు రామన్న దంపతులు మున్నూరుకాపు సంఘం భవనంలో, కుమార్‌పేట్ జనతా గణేష్ మండలిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో పుర అధ్యక్షురాలు రంగినేని మనీష, కౌన్సిలరు అందే శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


కొలిపుర ఖానాపూర్ చెరువు సమీపంలో పువ్వుపై


స్వర్ణకారుల సంఘం పంచముఖి వినాయకుడు

ఆదిదేవుని పూజల్లో పాల్గొన్న మంత్రి రామన్న

శాంతినగర్: వినాయక చవితిని పురస్కరించుకొని మంత్రి జోగురామన్న ఆయా మండపాల్లో ప్రతిష్టించిన విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి జిల్లాకేంద్రంలోని కుమార్‌జనతా గణేష్ మండలి వారు ఏర్పాటు చేసిన 42 అడుగుల భారీ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. మున్నూరుకాపు సంఘ భవనంలో ప్రతిష్టించిన గణేషుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా కుమార్‌జనతా గణేష్ మండలి వారు వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుండటాన్ని అభినందించారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటూ పండగలు నిర్వహించుకుంటేనే అందులోని పరమార్థం తెలుస్తుందన్నారు. ఈయన వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ రంగినేనిమనీష, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ ఆరెరాజన్న, వార్డు కౌన్సిలర్లు అందెశ్రీదేవి, కలాల శ్రీనివాస్, మెస్త్రం కృష్ణ, సామాజిక కార్యకర్త బండారిదేవన్న, ఆయా మండలి సభ్యులు తోటపరమేశ్వర్, మేకల అశోక్, సుగ్గెంవిఠల్, శశికాంత్, కాళ్లవిఠల్, లోకారి పోశెట్టి, తెరాస నాయకులు, తదితరులు ఉన్నారు.

ఫొటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ వద్ద పూజలు

జిల్లాకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం ముందు మీడియా ఫొటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద శనివారం మంత్రి జోగు రామన్న పూజలు చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఛైర్మన్ కస్తాల ప్రేమల, జడ్పీటీసీ అశోక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆరె రాజన్న, సామకాజిక కార్యకర్త బండారిదేవన్న, తెరాస నాయకులు రామోజీ ఆంజనేయులు, మండలి సభ్యులు పిట్లరాము, వినోద్, రవి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఖండాంతరాల్లో పిండి వినాయకుడికి పూజలు

ఆదిలాబాద్ సాంస్కృతికం: దివి నుంచి భూవికి దిగిన బొజ్జ గణపయ్యకు ఖండాంతరాల్లోనూ పూజలు అందుకుంటున్నాడు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన సాయిప్రసాద్, అనుషా దంపతులు రెండేళ్లుగా బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డారు. ప్రతి పండగను వీరు ఘనంగా జరుపుకొంటారు. ఆ దేశంలో విగ్రహాలు దొరకకపోవడంతో పిండితో వినాయకుడి ప్రతిమను తయారు చేశారు. అందంగా అలంకరించి ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో పదకొండు రోజులు పూజించి సమీప కొలనులో నిమజ్జనం చేస్తామని ఆ దంపతులు 'న్యూస్‌టుడే'తో వివరించారు. రెండేళ్లుగా పిండి వినాయకుడినే ప్రతిష్ఠిస్తున్నట్లు పేర్కొన్నారు.


రాణిసతీజి దేవాలయం ఎలుకల మధ్య లంబోదరుడు


పాతబస్టాండ్‌లోని హోలీ సంబరాల్లో వినాయకుడు


చిన్నారుల నృత్యాలతో గణేశుడి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో మండపానికి తీసుకెళ్తున్న నిర్వాహకులు

హాయిగా కూర్చొని తమాషా చూస్తున్నారా..

వైద్యారోగ్య శాఖ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి

ఎదులాపురం, న్యూస్‌టుడే: 'హాయిగా కూర్చొని తమాషా చూస్తున్నారా.. పని తీరుపై ఏ మాత్రం సంతోషంగా లేను' అంటూ ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి శనివారం రాత్రి జిల్లా వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమైన ఎంఆర్ టీకా కార్యక్రమంపై వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ కార్యక్రమంపై సుదీర్ఘంగా, పీహెచ్‌సీ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పరిధిల వారీగా వివరాలు తెలుసుకుంటూ పైవిధంగా స్పందించారు. జిల్లా అధికారుల ఆజమాయిషీ లేకుండా పోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని, పనిచేయని వారిని పక్కకు పెట్టాలని, ఎవరికి ఎలాంటి మినహాయింపులు ఇవ్వొద్దని సూచించారు. అత్యంత ప్రాధాన్యమున్న ఎంఆర్ టీకా కార్యక్రమం కొనసాగుతుండగా చిలుకూరిలక్ష్మీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పత్తాలేకుండా పోవడంతో ఆయనను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 24వ తేదీనాటికి 80,839 మంది పిల్లలకు అంటే 37.40శాతం మందికే ఈ టీకాలు వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయకపోవడం పట్ల సిబ్బంది పనితీరును తప్పు పట్టారు. మైనారిటీలు కొందరు ఈ టీకాలు వేసుకోవడానకి సుముఖంగా లేరన్న విషయం తెలుసుకొని మసీదుల ఇమాంలతో సమావేశాలు ఏర్పాటు చేసి టీకా ప్రయోజనాలను వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుండగా మన జిల్లాలో వెనుకబాటు ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్ గురించి సమీక్షించారు. అనంతరం జిల్లాలో మలేరియా వ్యాధి గురించి సమీక్షిస్తూ పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతాలను సంబంధిత వైద్యాధికారులు సందర్శిస్తున్నారా? లేదా? వారిని అడిగి తెలుసుకుంటూనే ఈ కేసులు ఉన్న ప్రాంతాలను డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు సైతం సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. మలేరియా వ్యాధి ప్రబలకుండా తక్షణం స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని లేనట్లయితే ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి రాజీవ్‌రాజ్, డీఐఓ తొడసం చందు, జిల్లా అదనపు వైద్యాధికారి కుమ్రం బాలు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు పి.సాధన, యశ్వంతరావు, డబ్ల్యూహెచ్‌ఓ, యునిసెఫ్ ప్రతినిధులు చేతన్‌కార్తిక్, విక్రమ్‌రెడ్డి, జిల్లా అదనపు వైద్యాధికారిణి(కుష్టు) శోభా పవార్, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం డీపీఎంఓ స్వామి, వివిధ పీహెచ్సీల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎంఆర్ టీకా కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా పాలనాధికారి బుద్ధప్రకాష్ ఎం.జ్యోతి

ఆదిలాబాద్

నేడు రాజ్‌గోండ్ సేవా సమితి సమావేశం

బేల, న్యూస్‌టుడే: రాజ్‌గోండ్ సేవా సమితి సమావేశాన్ని ఆదివారం పొనాల గ్రామంలోని బాజీరావు మహారాజ్ ఆలయం వద్ద నిర్వహిస్తున్నట్లు సమితి మండల కోశాధికారి కె.భగవాన్, గీతేదారు కొరెంగ లక్ష్మణ్, సర్‌వర్ బలిరాం తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దౌలత్‌రావు పటేల్, ప్రధాన కార్యదర్శి మేస్రం వాసుదేవ్ పాల్గొంటారని పేర్కొన్నారు. గిరిజనుల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు.



కార్గిల్ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష

కార్గిల్ పార్కు అభివృద్ధికి భూమిపూజ

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని పురపాలక కార్యాలయం ఎదుట ఉన్న కార్గిల్ పార్కు అభివృద్ధికి పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష భూమిపూజ చేశారు. రూ. 3 లక్షల నిధులతో చేపట్టనున్న ఉద్యానవన అభివృద్ధి పనులను శనివారం సాయంత్రం కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలోని పార్కుల్లో ఇది వరకే అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు వీటిని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ కొండల్‌రావు, ఏఈ అరుణ్, ఫ్లోర్‌లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్లు మేస్రం కృష్ణ, విజయ్, అశ్వక్, తెరాస నేతలు అశోక్‌స్వామి, కలీల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రఘుకుల్‌రెడ్డి

పప్పుధాన్యాల పంటలపై దృష్టి సారించాలి

బేల, న్యూస్‌టుడే: రైతులు వాణిజ్య పంటలతోపాటు పపుధాన్యాల పంటలపై దృష్టి సారించాలని ఎంపీపీ రఘుకుల్‌రెడ్డి అన్నారు. జాతీయ ఆహారభద్రత మిషన్ పథకం ద్వారా కాప్సి గ్రామ రైతులు సాగుచేస్తున్న పప్పుదినుసు పంటలను ప్రోత్సహించేందుకు 35 మంది రైతులకు 50 శాతం రాయితీపై రసాయన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ హాజరై మాట్లాడుతూ పప్పు పంటలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాయితీపై విత్తనాలు, మందులు పంపిణీ చేస్తోందన్నారు. భవిష్యత్తులో ఆహార కొరత తలెత్తకుండా పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. పథకం జిల్లా సమన్వయకర్త సి.నర్సింగు మాట్లాడుతూ పప్పుధాన్యాల పంటలపై అవగాహన కల్పించారు. ఈ పంటల సాగుతో నేలసారం పెరిగి దిగుబడులు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ డి. పులయ్య, ఏఓ భగత్ రమేశ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఉద్యోగాలపై అవగాహన సదస్సులు

శాంతినగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ బీసీ అభ్యర్థులకు అటవీశాఖలో భర్తీ చేయనున్న ఉద్యోగాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు కేంద్రం సంచాలకుడు జి.ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంలోని బీసీ స్టడీసర్కిల్‌లో ఈనెల 28న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈసదస్సు ఉంటుందన్నారు. అదేరోజు నిర్మల్‌లోని నందన డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈనెల 30న మంచిర్యాల, కుమురంభీమ్ జిల్లాల వారికి మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సు ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 08732-221280, 99496 84959 ఫోన్‌నెంబర్లను సంప్రదించాలన్నారు.

మున్నూరుకాపు కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్ గ్రామీణం: మండలంలోని అంకోలి గ్రామంలో శనివారం మున్నూరుకాపు సంఘం తాలుక కన్వీనర్ లోకారి పోశెట్టి ఆధ్వర్యంలో గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రం విఠల్, ప్రధాన కార్యదర్శిగా పూదరి గంగన్న, ఉపాధ్యక్షుడిగా కనక నరేశ్, కార్యదర్శిగా సుంకరి దేవిదాస్, కోశాధికారిగా ఓసా అశోక్ ఎన్నికయ్యారు.

పట్టణ గురుకులం.. బాలలకు వరం..

బేల, న్యూస్‌టుడే

వివిధ కారణాలతో నిరుపేద పిల్లలు, అనాథబాలలు, విధివంచితులు, బాల కార్మికులు చదువుకు దూరమైన డ్రాపౌట్స్ మిగిపోతున్నారు. ఇలాంటి బాలల్ని అక్కున చేర్చుకొని, విద్యాబుద్దులు నేర్పించి వారి బంగారు భవితకు బాటలు వేసేందుకు ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా బాలుర కోసం పట్టణ గురుకుల పాఠశాలలను ప్రారంభించింది. ఉచితంగా చదువుతో పాటు భోజన వసతి కల్పిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే కాలనీలో తాత్కాలిక పాఠశాల భవనంలో ఏర్పాటు చేయగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇది కొనసాగుతోంది. కేజీబీవీ తరహాలో విద్యాబుద్దులను నేర్పిస్తున్నారు. బడిబయట బాలలకు దీని వల్ల ఒనగూరే ప్రయోజనాల పై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం

- ఆదిలాబాద్‌లో ప్రారంభం
- కొనసాగుతున్న ప్రవేశాలు
- సద్వినియోగం చేసుకుంటే బంగారు భవిత

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల బాలలు ఏదో ఒక బడిలో చదువుతూ ఉండాలి. ఇందు కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నా జిల్లాలో ఏటా వందలాది బాలలు బడుల బయటే ఉంటుండగా, పలువురు బాల కార్మికులుగా మారుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు, తల్లి దండ్రుల మరణం..ఇతరత్రా కారణాలతో చదవులకు దూరంగా ఉంటున్నారు. చదువులకు దూరంగా ఉంటున్న బాలలను ఆ పరిస్థితుల నుంచి గట్టేక్కించి వారిని పాఠశాలలకు వెళ్లి చదువుకునేలా పట్టణ గురుకుల పాఠశాల(బాలుర)ను కొత్తగా ప్రారంభించింది. మొత్తం 80 మంది బాలురకు ఇందులో ప్రవేశాలను కల్పిస్తున్నారు. గత నెల 15న ఈ పాఠశాలను మంత్రి జోగురామన్న ప్రారంభించారు. అనాథలైన బాలలు, పేద పిల్లలు, బాల కార్మికులు, బడిమధ్యలో మానేసిన బాలలకు ఇందులో ప్రవేశాలను జిల్లా విద్యాశాఖ కల్పిస్తోంది. ఉచితంగా విద్యా బోధనతో పాటు ఏకరూప దస్తులు, పుస్తకాలు అందజేయడంతో పాటు పాఠశాలలోనే ఉచితంగా వసతి కల్పిస్తూ మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో అమలవుతున్న ఆహారం మెనూ కంటే పై స్థాయిలోనే ఇందులోని విద్యార్థులకు నిత్యం భోజన వసతి కల్పిస్తున్నారు. ఇందు కోసం ఒక్కో విద్యార్థి పై నెలకు రూ.1000 వరకు ఖర్చు చేస్తున్నారు. బాలురకు మాత్రమే ఇందులో ప్రవేశాలను కల్పిస్తున్నారు.

బాలల్లో కనీస సామర్థ్య స్థాయి పెంపొందించడం

బడీడుగా మారిన పిల్లలను అక్కున చేర్చుకుని కనీస సామర్థ్యా స్థాయిని పెంపొందించడమే ఈ పాఠశాల ఉద్దేశ్యం. ఇందుకు సుశిక్షుతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన జరుగుతోంది. రెగ్యులర్ చదువులకు భిన్నంగా ఏ తరగతి వారు చదువు మానేశారో, వారు చదువుల్లో ఏ స్థాయిలో ఉన్నారు..వారి వయస్సులను పరిగణలోకి తీసుకుని వారు ప్రస్తుతం ఏ తరగతిలో ఉండాలన్న దాన్ని అంచనా వేసి అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు. ప్రస్తుతం 21 మంది విద్యార్థులు ఇందులో చదువుతుండగా వారంత వసతి పొందుతున్నారు. 80 మంది విద్యార్థులకు ఇందులో చేర్చుకునే అవకాశం ఉంది.



పట్టణ గురుకుల పాఠశాల

ప్రవేశాలు ఇలా పొందవచ్చు..

అనాథ కుటుంబాల వారితో పాటు బడిమధ్యలో మానేసిన పేద పిల్లలు, ఇతరత్రా కారణాలతో పాఠశాలలకు దూరమై 6-14 ఏళ్లలోపు వయసు గల విద్యార్థులకు పట్టణ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు పొందవచ్చు. సంబంధిత మండల విద్యాధికారి సంప్రదించాలి. లేదా నేరుగా కేఆర్‌కే కాలనీలో పాఠశాలను సంప్రదించాలి

బడిబయట బాలలకు మంచి అవకాశం

- ప్రశాంత్‌రెడ్డి, ప్రత్యేకాధికారి, పట్టణ గురుకుల పాఠశాల



ప్రభుత్వం ప్రారంభించి పట్టణ గురుకుల పాఠశాల బడిబయట బాలలకు వరంగా ఉంది. మధ్యలో చదువు మానేసి బాలలకు వారి వయస్సుకు తగ్గ బోధన చేస్తూ సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. గురుకుల విధానంతో విద్యార్థులకు ఏలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉచితంగా చదుకునే అవకాశం ఉంది. బడిబటయ పిల్లలందరిని పాఠశాలలో చేర్పించేలా ప్రయత్నం చేస్తున్నాం.

గురుకుల పాఠశాలలను సద్వినియోగం వేసుకోవాలి

-కె.లింగయ్య, జిల్లావిద్యాధికారి



కొత్తగా ఈ ఏడాది ప్రభుత్వం ప్రారంభించిన పట్టణ గురుకుల పాఠశాలను అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. చదువులను మధ్యలో మానేసిన అన్ని వర్గాల పిల్లలను అందులో చేర్చుకుని వారికి చదువుతో పాటు భోజన వసతిని అందిస్తున్నాం. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, యువకులు, ఉపాధ్యాయులు, గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు ఇలాంటి పిల్లలను ఇందులో చేర్పించి వారి చదువులను ప్రోత్సహించాలి.



పాఠశాలను ప్రారంభించిన అనంతరం డీఈఓతో మాట్లాడుతున్న మంత్రి జోగురామన్న



విద్యార్థులతో అంకెలు చదివిస్తున్న సీఆర్‌టీ గణేష్

మీజిల్స్, రూబెల్లా టీకాను తప్పక వేయించాలి

జైనథ్, న్యూస్‌టుడే: మీజిల్స్, రూబెల్లా టీకాను తప్పక వేయించాలని జైనథ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకురాలు శ్యామల సూచించారు. శనివారం మండలంలోని ఆకుర్ల, లేకర్‌వాడ, బెల్లూరిగూడ, ఖాప్రి, జైనథ్ విజ్ఞాన్ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాను వేశారు. ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి టీకాను తప్పకుండా వేయించాలని సూచించారు. మీజిల్, రూబెల్లా వలన విరేచనాలు, న్యూమోనియా, మెదడువాపు వ్యాధులకు గురవుతారని, ఒక్కోసారి మరణానికి దారి తీస్తుందని పేర్కొన్నారు. టీకాలు వేయించేందుకు పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సెప్టెంబర్ 23 వరకు కార్యక్రమం ఉంటుందని, ప్రతి అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో టీకా ఉచితంగా వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుభాష్, ఏఎన్ఎం పుష్పలత, అంగన్‌వాడీ కార్యకర్తలు స్వప్న, పొచ్చక్క పాల్గొన్నారు.



విద్యార్థికి ఎంఆర్ టీకాను వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శాంతినగర్, న్యూస్‌టుడే: ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచితశిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కేంద్రం సంచాలకుడ కుంటాల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా నిర్వహించే ఉద్యోగాల భర్తీ పరీక్షలైన బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, పరీక్షల కోసం ఆరునెలల పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నామన్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం జిల్లాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 28వతేదీ నుండి సెప్టెంబర్ 8వరకు ఆన్‌లైన్ ద్వారా టీఎస్‌స్టడీసర్కిల్‌సర్కిల్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ప్రింటవుట్ కాపీని స్టడీసర్కిల్ కేంద్రంలో సమర్పించాలన్నారు. సెప్టెంబర్ 17న ఆన్‌లైన్‌లో అర్హత పరీక్ష ఉంటుందన్నారు. ఎస్సీ-75, ఎస్టీ-10, ఓబీసీ-15 శాతం ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.2లక్షలు, ఓబీసీలకు రూ.1లక్ష వార్షికాదాయం మించకుండా ఉన్నవారు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 94941 49416, 99492 89050 ఫోన్‌నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఆదిలాబాద్

కొనసాగుతున్న రిలేదీక్షలు

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలన గ్రామీణ సంస్థ(సెర్ప్) మండల స్థాయి సిబ్బంది రిలేదీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు శనివారం 11వ రోజుకు చేరాయి. ఇందులో భాగంగా కుమురం భీం విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. తొలుత అక్కడి కూడలిలో మానవహారం నిర్వహించారు. ఆ తర్వాత దీక్షల శిబిరానికి చేరుకున్నారు. కార్యక్రమంలో సెర్ప్ మండలస్థాయి ఉద్యోగుల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతిరాం, ఉపాధ్యక్షుడు సర్వేశ్వర్, నాయకులు రాంరెడ్డి, లక్ష్మి, జలజ, మంగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి



బేలలో.. పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బేల, న్యూస్‌టుడే: మండలంలో వినాయక చవతి వేడుకలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బేల నుంచి వివిధ గ్రామాల యువకులు వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి ఊరేగింపుగా వాహనాల్లో తమ గ్రామాలకు తీసుకెళ్లారు. బేల, కొత్తసాంగిడి, సిర్సన్న, అవాల్‌పూర్, సాంగిడి, మశాల, దహిగావ్, చప్రాల, సైద్‌పూర్, జూనోని, మాంగ్రూడ్ తదితర గ్రామాల్లో అధిక సంఖ్యలో ప్రతిష్ఠించారు.

ఆదిలాబాద్ గ్రామీణం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్ఠించి పూజించాలని మావల సర్పంచి ఉష్కం రఘుపతి అన్నారు. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకొని మావల గ్రామంలో వార్డు సభ్యులు, తెరాస నాయకులతో కలిసి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన గణపతులతో పర్యావరణం పూర్తిగా కలుషితమై భవిష్యత్తులో మానవ మనుగడ కష్టంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు నల్ల రాజేశ్వర్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు ఉమాకాంత్‌రెడ్డి, గ్రామస్థులు సుదీర్, మహేందర్, భీమన్న, జగదీశ్‌గౌడ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



మావలలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సర్పంచి ఉష్కం రఘుపతి

ఆదిలాబాద్ సాంస్కృతికం: వినాయక చవితి సందర్భంగా జిల్లా కేంద్రంలోని తిర్పెల్లి కాలనీలో మట్టి విగ్రహాలు కొనుగోలు చేయడంలో ప్రజలు పోటీ పడ్డారు. ఉదయం 11 గంటలకే మట్టి విగ్రహాలు అయిపోవడంతో చాలామంది నిరాశ చెందారు. గతంలో మట్టి విగ్రహాలు ఎక్కువ చేసిన నగిషి కుటుంబాలు అవి విక్రయాలు కాకపోవడంతో ఈసారి కొరత ఏర్పడింది. జోగుఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ విషయాన్ని తెలుసుకున్న స్థానికులతో పాటు పట్టణ చుట్టుపక్క గ్రామ ప్రజలు భాగ్యనగర్ కాలనీకి వెళ్లారు. మూడేళ్లుగా జోగు ఫౌండేషన్ మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తోంది. పుర అధ్యక్షురాలు రంగినేని మనీష, ఫౌండేషన్ అధ్యక్షుడు జోగు ప్రేమేందర్‌ల చేతుల మీదుగా 5 వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేయడంతో ప్రజలు వాటిని ఆనందంగా అందుకున్నారు.



భాగ్యనగర్ కాలనీలో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న పుర అధ్యక్షురాలు మనీష, జోగు ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రేమేందర్





మట్టి వినాయక విగ్రహాలను తీసుకెళ్తున్న ప్రజలు



మట్టి చిట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి ఇంటికి తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు

'తెరాస నేతలకు కోదండరామ్‌ను విమర్శించే హక్కులేదు'

శాంతినగర్, న్యూస్‌టుడే: తెలంగాణ ఐకాస ఛైర్మన్ కోదండరామ్‌ని విమర్శించే హక్కు తెరాస నాయకులకు లేదని జిల్లా జేఏసీ కోఛైర్మన్లు సామలప్రశాంత్, బాలశంకర్‌కృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, కుల, రాజకీయ పార్టీలని ఏకం చేసి రాష్ట్రసాధనలో కీలకపాత్ర పోషించారన్నారు. తెరాస ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చి ప్రజాధనాన్ని వృధా చేస్తున్న తీరుపై నిరసన తెల్పుతుంటే ధర్నాచౌక్‌ను ఎత్తివేస్తాననడం ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార దురంహకారానికి నిదర్శనమన్నారు. ఏపదవి ఆశించకుండా ప్రజాసమస్యలపై పోరాడుతున్న కోదండరామ్‌ను ప్రతిపక్షాల ఏజెంట్ అని లోకభూమారెడ్డి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవ వేడుక



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం కళాశాల మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో సత్తాచాటుతున్నారని పేర్కొన్నారు. అన్ని రంగాల్లోనూ మహిళలకు సమ ప్రాధాన్యం కల్పిస్తున్నారని వివరించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అంతకుముందు మహిళా సాధికారత విభాగం కన్వీనర్ సంగీత మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోత్స్న, సరితారాణి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యుడు

అంగన్‌వాడీలో వైద్యశిబిరం

ఎదులాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని రిక్షాకాలనీ అంగన్‌వాడీ కేంద్రం-4లో ఆర్‌బీఎస్‌కే(రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం) బృందం ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో ఆ కేంద్రంలోని చిన్నారులందరికీ వైద్య సిబ్బంది పరీక్షలను చేశారు. ఆర్‌బీఎస్‌కే బృందం వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కేంద్రంలోని పిల్లలకు అవసరమైన మందులు, మాత్రలను ఉచితంగా అందజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఎంఆర్ టీకాల వల్ల ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సువర్ణ, అంగన్‌వాడీ కార్యకర్త గౌరమ్మ, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నాబావుసాఠే సేవలు చిరస్మరణీయం

సిరికొండ, (ఇచ్చోడ గ్రామీణం): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన అన్నాబ్భావుసాఠే సేవలు చిరస్మరణీయమని కమిటీ జిల్లా అధ్యక్షులు నాందేవ్ కాంబ్లే అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి పెంటన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ, జిల్లా అధ్యక్షులు నర్సింగ్, మండల అధ్యక్షుడు సురేష్, తెరాస మండల అధ్యక్షుడు బాలజీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బషీర్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు హాజరు పత్రాలు జారీ చేయాలి

జైనథ్, న్యూస్‌టుడే: ఎన్‌పీఆర్(నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ అప్‌డేషన్)లో పాల్గొన్న ఉపాధ్యాయులకు హాజరు పత్రాలను తహసీల్దార్ వెంటనే జారీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాయంలో ఉపతహసీల్దార్ సమీర్ హైమద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు ఈ. శివ్వన్న మాట్లాడుతూ 2015లో ఎన్‌పీఆర్ కోసం ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే చేపట్టారన్నారు. సెలవుల్లో పనిచేసిన ఆ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీసీఎల్స్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆ సీసీఎల్స్ పొందడానికి మండల రెవెన్యూ అధికారి హాజరు పత్రాలను జారీ చేయాల్సి ఉంటుందన్నారు. వాటిని తహసీల్దార్ వెంటనే జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి గణేశ్, సభ్యుడు విఠల్ పాల్గొన్నారు.



ఉప తహసీల్దార్ సమీర్ హైమద్‌కు వినతి పత్రం అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నేడు ప్రధాని మన్‌కీబాత్ ప్రసంగం

శాంతినగర్, న్యూస్‌టుడే: భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతినెల దేశప్రజలను ఉద్దేశించి చేసే 'మన్‌కీ బాత్' ప్రసంగాన్ని ఆదివారం ప్రసారం చేస్తున్నట్లు కేంద్రం సహాయ సంచాలకుడు సుమనస్పతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11గంటలకు దిల్లీ కేంద్రం నుంచి ప్రసారం రిలే అవుతుందన్నారు. అదేరోజు రాత్రి 8గంటలకు తెలుగు అనువాదం ప్రసారమవుతుందని తెలిపారు.

కుసుమ రకాలపై ప్రసారం

కిసాన్‌వాణి కార్యక్రమంలో భాగంగా రాత్రి 7.15 నుంచి 7.45 వరకు కుసుమ రకాలు, గుణగణాలను వివరిస్తూ కార్యక్రమం ప్రసారమవుతుందన్నారు. వ్యవసాయ శాఖ విశ్రాంత సహాయ సంచాలకుడు సి. నర్సింగ్‌తో ముచ్చటిస్తూ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం సంప్రదాయ వ్యవసాయంలో అనుబంధం పశుపోషణ, పాడిరైతులకు సూచనలు చేస్తూ పశుసంవర్ధక శాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు దేవిదాస్ దేశ్‌పాండే వివరిస్తారన్నారు.

శ్రీబలరాముడి జయంత్యుత్సవాలను జరుపుకోవాలి

తాంసి, న్యూస్‌టుడే: ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు రైతులు శ్రీబలరాముడి జయంత్యుత్సవాలను జరుపుకోవాలని కిసాన్‌సంఘ్ జిల్లా అధ్యక్షుడు మారుతిపటేల్, జిల్లా కార్దయర్శి భూమారెడ్డి శనివారం తెలిపారు. బలరాముడి ఆయుధం నాగలితో పాటు ఆవుకు ప్రత్యేక పూజలు చేసి, గ్రామాల్లోని ఆదర్శ రైతును సన్మానించాలని పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నేరడిగొండ, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం ఆయన నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన చాంద్‌పాషా కొన్నినెలలుగా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని, ఆయనకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 60 వేల చెక్కును బాధితుడికి అందజేశారు. అదే గ్రామానికి చెందిన దేవుబాయి కొంత కాలంగా గర్భ సంబంధిత వ్యాధితో బాధపడున్నందున ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 15500 విలువ చేసే చెక్కును అందజేశారు. ఇద్దరి వైద్య ఖర్చుల కోసం బాధితులకు నేరడిగొండ జడ్పీటీసి సభ్యురాలు సయ్యద్ యాస్మిన్ నివాసంలో చెక్కులను అందజేశారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESS



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

నాగేంద్ర కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ & హైడ్రాలిక్ మిషన్స్ అమ్మకం. తయారైనవి కొంటాం, Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, వైజాగ్ ✆ 88850 99387. (నో ఛార్జెస్).

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త కాన్సెప్ట్‌తో సొంత ఇల్లు, కారు మరియు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకునే వారికి స్వాగతం ✆ 9063446007/ 9121647479



వినాయక చవితి శుభాకాంక్షలతో UICT Computers Any Course @ 770/-. Courses: PGDCA, DTP, TALLY, HARDWARE Mukharam Plaza, Chennur Road Mancherial. Cell: 98489 80213.

MULTIMEDIA

ARENA యానిమేషన్‌లో విద్యార్థిగా చేరండి. ఉద్యోగంతో వెళ్ళండి! 10th/ ఇంటర్/ డిగ్రీ (P/F) అయిన వారికి శుభవార్త! గత 20 సం॥లుగా 20 దేశాలలోని 5 లక్షలకుపైగా విద్యార్థులకు నిరుద్యోగులకు "మల్టీమీడియా యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ (VFX)" కోర్సులో శిక్షణనిచ్చి దేశవిదేశీ సంస్థలలో & సినీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక సంస్థ. అరీనా యానిమేషన్- ఇప్పుడు మన కరీంనగర్ బ్రాంచి వార్షికోత్సవం సందర్భంగా మొదటి 10 అడ్మిషన్లకు 50% వరకు ఫీజు రాయితీ (లేదా) ఫ్రీ Laptop# సెల్: 99513 77744.



ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు PPTTC ట్రైనింగ్ & సర్టిఫికెట్ ప్రభుత్వ ఆమోదిత కొరకై సంప్రదించండి. 87905 60307.



✚ డాక్టర్ విజిట్ ✚
న్యూరో ఫిజిషియన్
ప్రతి రోజు

తలనొప్పి, కండరాల జబ్బులు, ఫిట్స్, పక్షవాతం, నరాల బలహీనత, మూతి వంకర, మెడనొప్పి, తల తిరగడం, వెన్నునొప్పి, వణుకు మొదలగు సమస్యల నివారణకు సంప్రదించండి.

డా॥ అనికేత్. పాండే న్యూరో ఫిజిషియన్ MD, DM

ఎక్స్-అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ ప్రభుత్వ వైద్య కళాశాల-ఔరంగాబాద్-మహారాష్ట్ర (ర.నెం.03270)

ఉ. 09 గం॥ల నుండి సా. 8 గం॥ల వరకు అందుబాటులో ఉంటున్నారు.

మా వద్ద : EEG, NCS, ENMG, LAB

మేధ న్యూరో కేర్ సెంటర్
బెల్లంపల్లి రోడ్, కోర్టు ముందు, హైటెక్‌సిటీ, మంచిర్యాల
Cell : 73309 935 07, 94946 16108

✚ డాక్టర్ విజిట్ ✚
రుమటాలజిస్ట్

తేది : 29-08-2017 మంగళవారం రోజున ఉ. 09 గం॥ల నుండి సా. 6 గం॥ల వరకు. మెడ, నడుము, మోకాళ్ళు, చేతివేళ్ళు, ము.. కీళ్ళ నొప్పులతో బాధ పడుతున్నారా! దీనిని కీళ్ళవాతం అంటారు. ఈ కీళ్ళ వ్యాధి నివారణకు సంప్రదించవలసిన డాక్టర్ "రుమటాలజిస్ట్" డా॥ పి. భానుతేజ

MBBS, D-ORTHO, DNB ORTHO, MCH ORTHO, FELLOWSHIP IN JOINT RHEUMATALOGY

ఫోన్ ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోండి

మేధ న్యూరో కేర్ సెంటర్
బెల్లంపల్లి రోడ్, కోర్టు ముందు, హైటెక్‌సిటీ, మంచిర్యాల
73309 93507
9494616108

✚ నేడే డాక్టర్ విజిట్ ✚

డా॥ పి.పవన్ కుమార్
M.D.D.M., (Consultant Neuro Physician)
నరముల వైద్య నిపుణులు
సెల్: 9966927327
ఆదివారము ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 6-00 గం॥ల వరకు విజిట్

న్యూలక్ష్మీ మెడికల్ స్టోర్స్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, నిర్మల్, సెల్: 9849441221

Sreeja Ads - 9849477808

NUERO

✚ డాక్టర్ విజిట్ ✚
న్యూరో ఫిజిషియన్
ప్రతి ఆదివారము

తేది : 27-08-2017 ఆదివారం రోజున ఉ. 09 గం॥ల నుండి సా. 6 గం॥ల వరకు తలనొప్పి, కండరాల జబ్బులు, ఫిట్స్, పక్షవాతం, నరాల బలహీనత, మూతి వంకర, మెడనొప్పి, తల తిరగడం, వెన్నునొప్పి, వణుకు మొదలగు సమస్యల నివారణకు సంప్రదించండి.

డా॥ శరవణకుమార్ దేవులపల్లి
న్యూరో ఫిజిషియన్ MD, DM
న్యూరాలజీ USA, గారు అందుబాటులో ఉంటున్నారు.

ఫోన్ ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోగలరు.

మా వద్ద : EEG, NCS, ENMG, LAB

మేధ న్యూరో కేర్ సెంటర్
బెల్లంపల్లి రోడ్, కోర్టు ముందు, హైటెక్‌సిటీ, మంచిర్యాల
Cell : 73309 935 07, 94946 16108



MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 91007 20757



HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 77020 16545.

28లక్షల 50 వేలకే B.B.నగర్ దగ్గరలో HMDA గేటెడ్ కమ్యూనిటిలో 2BHKఇంట్లో A/c, T.V. ఫుల్ ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్లు, విత్ బ్యాంక్‌లోన్. Ph: 9059959696

మంచిర్యాల లొకాలిటీ జన్మభూమినగర్‌లో కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రక్కన 150 గ॥లలో ఉన్న G+2, 3 అంతస్తులు ఉత్తరం ఫేసింగ్ 20 ft. రోడ్ నెలకు 20,000/- కిరాయి వచ్చే ఇల్లు అమ్మబడును. Cell: 89198 77423, 93939 09007.

LAND FOR SALE

మంచిర్యాల జిల్లా, భీమిని (మం), రాంపూర్ శివారులో 5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. రాంపూర్ ప్రాజెక్ట్ క్రింద కెనాల్ సౌకర్యం కలదు. వాటర్ సోర్స్ కలదు. సంప్ర॥ 80965 84583, 91825 06428.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Patta Land Battisawargan Shivvaru, Ponnari, Best Lay out for Colleges. Cell No. 97042 94925, 83416 56031.

Medchal HMDA Prime Villa Plots NH-44, Facing Venture Gated Comm, All Amenities Dir Access to Medchal Rly Stn, 5 Min to Bus Stand. Spot Reg 70% Bank Loan. 9963584000/ 9959392345.

మంచిర్యాల జిల్లాలో ఇండిపెండెంట్ ఇండ్లు, ఓపెన్ ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, వ్యవసాయ భూములు కొనబడును మరియు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు.(Timings-10AM TO 5PM). Cell: 80082 63567.

మైనేని డవలపర్స్ వారి తెలంగాణ తిరుపతి యాదగిరి గుట్టకు ఆనుకొని DTCP అప్రూవ్డ్ గే॥ కమ్యూనిటీ లే అవుట్‌లో ప్లాట్లు 75 % లోన్ స్పా॥రి॥ & EMI's ✆ 7396241418

మంచిర్యాల పట్టణంలోని హింది హైస్కూల్ ప్రక్కన 3 షెటర్స్ గల కమర్షియల్ ఫ్లాట్ అమ్మబడును. Cell: 99895 25801.

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265



B.R.N Multi Group of Marketing Wanted Sales Executives & Receptionist (Female) Contact: 90003 83123, 80742 02055.

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

Wanted Marketing Manager New District wise. Contact immediately Sysford Healthcare. Kukatpally Hyd. ✆ 97045 45445.

హోలిస్టిక్ హోమియోకేర్ మంచిర్యాల నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్‌లు (Degree), కాంపౌండర్స్ (Inter), ఆఫీస్ బాయ్స్ (10th) ఫుల్ టైం/పార్ట్ టైం కావలెను.సంప్ర: 99637 00800, 08736-250800.

Need Faculties for Computer Retail Sales Nursing English to Nirmal (Salary Negotible) Brightlight society. ✆: 9989717587/ 8939883472, bala.blsngo@gmail.com.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

సబ్జెక్టులు: E.T, M.P.H.W (F) M.L.T, కి బోధించుటకు లెక్చరర్లు కావలెను. Q: B.Tech, G.N.M /B.Sc (నర్సింగ్) సంప్ర॥ 98490 10893, 83411 70170.

మంచిర్యాల్ HYDలో 24Lic 2BHK ఇండిపెండెంట్ ఇండ్లు అపార్ట్‌మెంట్స్, ఎకరాలు Open ప్లాట్లు అమ్మబడును. అలాగే తిరుపతిలో కూడా బ్యాంక్‌లోన్‌లో Cell: 70367 72244.

పార్ట్‌టైం- ఫుల్‌టైం: మీ మండలంలోని స్కూల్ కాలేజీలకు ID Cards సప్లై చేస్తూ నెలకు 5000 నుండి 10,000 వరకు సంపాదించండి. సంప్ర॥ 77998 98677.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP: 86390 00084 / 79937 04937 / TS: 81423 22214 / 53.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

నిరుద్యోగులకు శుభవార్త స్వతహాగా మీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశం టి.వి, ఫ్రిడ్జ్, ఏ.సి, డి.టి.ఎచ్ ఎలక్ట్రికల్ ఇతర డిప్లమో కోర్సులు నేర్పించి మీకు ప్లేస్‌మెంట్స్ ఇవ్వబడును. ✆ 9603327027

మెడిలైఫ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం కల్గిన నర్సులు, ఆరోగ్యశ్రీ బిల్లింగ్, కార్పొరేట్ బిల్లింగ్, రెస్పిరేటరీ థెరపిస్ట్, సెక్యూరిటీ, హౌజ్ కీపింగ్ సిబ్బంది కావలెను. సెల్: 99083 41991.

మంచిర్యాలలోని బాబా రాందేవ్‌జీ గారి పతంజలి ఆయుర్వేదిక్ షాపులో పని చేయుటకు ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సంప్ర: 96522 27079, 90599 87308.

మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత కలదు. ఫీల్డ్‌వర్క్ చేసే వారికి మాత్రమే. Cell: 99081 05457, 77998 89053.

Wanted to Teach English, Maths and EVS From Classes I-V. Excellent E/M. Echoda. ✆: 9063965600, 9848314747, 9533366100.

MARKETING / SALES

Wanted Marketing Executives for a Reputed Photo, Album Printing Digital Press. Two Wheeler Must. Nirmal, Adilabad. Candidates Preffer. 8977077736/ 9100235553.

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

DRIVERS

లైఫ్ స్టయిల్ ఫర్నీచర్, కరీంనగర్ గాంధీ రోడ్‌లో పని చేయుటకు Tata Ace, Ashok Layland, Ape ట్రాలీ నడుపుటకు లైసెన్స్ బ్యాడ్జీ కల్గిన వర్కర్ కం డ్రైవర్స్ కావలెను. జీతం: 7000/-, ఉచిత వసతి. సెల్: 99498 63130.

ACCOUNTING

Tally GST Suvidha Providers For GST Registrations And Services - Tally ERP9 Training With GST Implementation - Tally Software Sales Services: Vasishta Solutions Opp: RBHV School Chennur Road, MANCHERIAL Contact: 96523 28568, 70937 24996.

IT HARDWARE

తమంచిర్యాల స్థానికులకు మాత్రమే- కంప్యూటర్ సేల్స్ & సర్వీస్‌లో పనిచేయుటకు ఫుల్ టైం ఉద్యోగావకాశం. అర్హతలు- కంప్యూటర్ హార్డ్‌వేర్ & బేసిక్ ట్రబుల్ షూటింగ్, సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్ నందు కనీస నాలెడ్జి/ అనుభవం 95055 56600

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దళితులపై దాడులను అరికట్టాలని వినతి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడిని కలిసిన జిల్లా నేతలు

శాంతినగర్, న్యూస్‌టుడే: దళితులపై దాడులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఐకాస ఛైర్మన్ దుర్గం రాజశ్వర్, అంబేడ్కర్ మెమోరియల్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ మహాత్మేలు ఎస్సీ, ఎస్టీ కమీషన్ జాతీయ సభ్యుడు కె.రాములును కలిసి విన్నవించారు. శుక్రవారం దిల్లీలోని లోక్‌నాయక్ భవన్‌లో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. వారు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న దళితులపై తెలంగాణ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యంగా కర్రలతో కొట్టించిందన్నారు. జిల్లాలో కొంతమంది దళితులు అగ్రవర్ణాల దురహంకారానికి గురవుతూ అట్రాసిటీ కేసులు నమోదవుతున్నా అధికారుల సరైన విచారణ లేక కేసులు మధ్యలోనే సమసిపోతున్నాయన్నారు. దళితబస్తీ పేరిట ఎస్సీ లబ్ధిదారులకు అందించే భూముల్లో అన్యాయం జరుగుతుందన్నారు. బేలలో జరిగిన దళితుడు కాంబ్లే ఉత్తం హత్య కేసులో పోలీసులు సరైన విచారణ చేయకుండా జాప్యం చేయడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సమస్యలను విన్నవించినట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ జాతీయ అధ్యక్షుడిని జిల్లాకు ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

గణేష్ మండళ్ల కమిటీ సభ్యుల సమావేశం

ఆదిలాబాద్ నేరవిభాగం: గణేష్ నవరాత్రుల్లో మండళ్ల వారు ఎలా నడుచుకోవాలనే అంశంపై శనివారం జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఆదిలాబాద్ డీఎస్పీ లక్ష్మీనరసిహ, సీఐలు స్వామి, సురేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి పట్టణంలోని మండళ్ల సభ్యులు హాజరయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ నవరాత్రులు పూర్తయ్యేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోజూ పెట్రోలింగ్ పోలీసులకు గణేష్ మండళ్ల పరిస్థితిని వివరించాలన్నారు. మండళ్లవద్ద పెద్ద శబ్దాలు లేకుండా, పేకాట, ఇతర జూదాలను దరిచేరనీయరాదన్నారు. పోలీస్ హాజరు పట్టికలో కమిటీ సభ్యుల్లో ఒకరు రోజూ సంతకం చేసి వివరాలు రాయాలన్నారు. హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.

29న పాఠశాలల్లో క్రీడాపోటీలు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 29న ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని క్రీడామైదానంలో 14,17ఏళ్ల విభాగం బాల, బాలికల ఈత, కరాటే, జిమ్నాస్టిక్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సమాఖ్య నిర్వాహక కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు ఉదయం 10.30గంటలకు ప్రారంభమవుతాయని ఆసక్తి గల విద్యార్థులు ఆధార్, బోనఫైడ్, జనన ధ్రువీకరణపత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. ఇతర వివరాలకు 94407 65485 నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎస్టీయూ వసంతోత్సవ గోడప్రతుల ఆవిష్కరణ

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే 70వ వసంతోత్సవాల గోడప్రతులను మంత్రి జోగు రామన్న ఆవిష్కరించారు. శుక్రవారం సంఘం నేతల సమక్షంలో ఆయన నివాసంలో పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన విజయవంతం చేసినట్లే రాష్ట్ర స్థాయిలోనూ ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి హాజరవుతానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిల్కావిలాస్, జాదవ్ అశోక్‌కుమార్, నేతలు బెజ్జంకి రవీంద్ర, పి.నరేందర్, మనోజ్‌చంద్రసేన్, శ్రీనివాస్, నిర్వహణ శాస్త్రి, ఎం.రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోసం 28న ర్యాలీ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, ఉద్యోగులకు వర్తింపజేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల కార్యచరణ సమితి(జాక్టో) ఆధ్వర్యంలో ఈ నెల 28న ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ చిల్కా విలాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉదయం 11.30 గంటలకు ఎస్టీయూ భవనం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, జాక్టో నేతలు, సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

పట్టాలపై కొత్త ముద్ర!

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నాయి. దీంతో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులకు మేలు కలగనుంది.

విద్యాసంబంధ పనుల నిమిత్తం కాకతీయకు వెళ్లాలంటే దూరభారంతో అవస్థలు పడిన విద్యార్థులు, అధ్యాపకులకు తాజాగా తెలంగాణ విశ్వవిద్యాలయం కేటాయించడంతో ప్రయాణ కష్టాలు చాలా వరకు దూరం కానున్నాయి. దీంతో కలిగే ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' కథనం.

ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూర్‌లో డిగ్రీ కళాశాలతో పాటు జిల్లా కేంద్రంలో రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటితో పాటు ఆయా ప్రాంతాల్లో 20వరకు ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో 4వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. డిగ్రీ విద్యను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఉన్నత విద్యాశాఖ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. గతేడాది నుంచే సెమిస్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. డిజిటల్ తరగతులు, బయోమెట్రిక్ అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యార్థులు, అధ్యాపకుల హాజరుశాతం పెంచుతూ సక్రమంగా తరగతులు కొనసాగేలా చర్యలు చేపట్టింది. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో పలు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తోంది. తాజాగా జిల్లాలను విభజించడంతో విశ్వవిద్యాలయాలను కొత్త జిల్లాలకు అనుగుణంగా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులకు మేలు కలిగేందుకు ఆస్కారముంటుంది. ఈ విద్యాసంవత్సరం నుంచి ఫీజుల వసూలు, పరీక్షల నిర్వహణతో పాటు ఇతరాత్ర విద్యాసంబంధిత పనులను తెలంగాణ విశ్వవిద్యాలయమే చేపట్టనున్నట్లు అధికారవర్గాలు ధ్రువీకరిస్తున్నాయి. దీనికి సంబంధించి మౌఖికంగా ఆదేశాలిచ్చిన ప్రభుత్వం త్వరలోనే పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుందనే ప్రచారం సాగుతోంది.

తగ్గనున్న దూరం

ఇన్నాళ్లు వరంగల్ జిల్లాలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల పరిధిలోని డిగ్రీ, పీజీ కళాశాలలు ఉన్నాయి. విద్యాసంబంధిత పనుల నిమిత్తం విద్యార్థులు, అధ్యాపకులు, డిగ్రీ కళాశాలల ప్రధానాచార్యులు వరంగల్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఫీజులు చెల్లించడం, పరీక్షల నిర్వహణ, ధ్రువపత్రాల పంపిణీ తదితర వాటి కోసం తప్పనిసరిగా వరంగల్‌కు వెళ్లాల్సి ఉంటుంది. ఆదిలాబాద్ నుంచి అక్కడికి వెళ్లాలంటే 300 కి.మీ.లు ఉండటంతో ప్రయాణకష్టాలు పడాల్సి వచ్చేది. బస్సుల్లోనైతే ముందు రోజూ రాత్రి బయలుదేరితే తెల్లవారుజామున 4 గంటలకు వరంగల్‌కు చేరుకుంటారు. దీంతో ఉదయం పని ముగించుకొని సాయంత్రం బస్సు ఎక్కితే రాత్రి పూట ఇక్కడకు చేరుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం రైలు మార్గం అందుబాటులో ఉన్నప్పటికీ.. ప్రయాణ సమయం మరింత ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలా మంది బస్సులనే ఆశ్రయించాల్సి వస్తోంది. తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్ జిల్లాలో ఉంది. ఆదిలాబాద్ నుంచి 150 కి.మీ. దూరం వస్తోంది. బస్సులో వెళ్తే కేవలం 3.30 గంటల సమయం పడుతుంది. ఉదయం జిల్లా కేంద్రం నుంచి బయలుదేరితే పని ముగించుకొని సాయంత్రం వరకు తిరిగి రావచ్చని కొందరు అధ్యాపకులు చెబుతున్నారు.

ప్రయాణ కష్టాలు తీరుతాయి

- సంతోష్‌కుమార్, ప్రిన్సిపల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల



ఆదిలాబాద్ జిల్లా కళాశాలలను తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకొస్తే ప్రయాణ కష్టాలు సగం తీరతాయి. విద్యార్థులకు సైతం అత్యవసరంగా విశ్వవిద్యాలయానికి వెళ్లాల్సి వస్తే వారు సైతం అవస్థలు పడేవారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అందరికీ మేలు జరిగేందుకు ఆస్కారముంటుంది.

కరిగిపోతున్న గుట్టలు..



❏ మొరం తవ్వగా ఏర్పడ్డ ఈ గుంతలు దేవాపూర్ అటవీ తనిఖీకేంద్రానికి కూతవేటు దూరంలోనివే. ప్రభుత్వ, అటవీ భూములు అనే హద్దుల్లేకుండానే అడ్డగోలుగా తవ్వకాలు జరిపారు. అడ్డొచ్చిన చెట్లు, గుట్టలను సైతం కనిపించకుండా తవ్వేశారు. తలమడుగు మండలం దేవాపూర్, కజ్జర్ల, తాంసి మండలం పొన్నారి, మావల ప్రాంతాల్లో పదేళ్లుగా మొరం తవ్వకాల వల్ల దట్టమైన చెట్లు పొదలతో నిండిఉన్న గుట్టలకు గుట్టలు కనుమరుగయ్యాయి. ఆదిలాబాద్ పట్టణ ప్రాంతానికి రోజుకు వందలకొద్ది టిప్పర్లతో మొరాన్ని తరలిస్తున్నా ఒక్క అధికారి కూడా ఆపడానికి ప్రయత్నించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

(మొదటిపేజీ తరువాయి)

పన్నులు కూడా వసూలు కావడంలేదు. ప్రభుత్వ, అటవీభూములనే లక్ష్యంగా చేసుకుని తవ్వకాలు చేపట్టారు. అటవీప్రాంతంలో భూములను తవ్వేసి భవిష్యత్తులో మళ్లీ మొక్కలు నాటడానికి .. పెరగడానికి ఏమాత్రం అవకాశం లేకుండా చేస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరమే అయినా.. పట్టించుకునేవారే లేకపోయారు.

ఒక్కటీ అనుమతిలేకుండా..

గ్రానైట్, కంకర క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలకు కూడా గనులశాఖ నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే మంజూరు చేస్తారు. అటవీప్రాంతంలో చెట్టును నరికివేస్తేనే కేసులు పెట్టే అటవీశాఖ అధికారులు ఆ చెట్లనే కాకుండా.. ఆఖరుకు భూములను తవ్వేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ భూములు అయినా.. పట్టా భూముల్లోనైనా నిబంధనలకు లోబడే అనుమతులు పొందాలి. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లాలో ఒక్కటంటే ఒక్కటి కూడా అనుమతులు పొందిన మొరం క్వారీలు లేవు. తవ్వకాలు జరిపేదంతా అక్రమమే. అనుమతులు పొంది ఉంటే క్యూబిక్ మీటరుకు రూ. 30 చొప్పున చెల్లించాలి. రెండు శాతం ఆదాయం పన్ను, ఒక శాతం కార్మిక పన్ను చెల్లించాలి. మాఫియా తరహాలో మొరం తవ్వకాలు జరుపుతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు చోద్యం చేస్తున్నారు. ఇటీవల గనులశాఖ అధికారులు మొరంతరలిస్తున్న వాహనాలను మాత్రమే పట్టుకుని జరిమానా విధించారు. ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించలేదు. వాళ్ల కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతున్నా పట్టించుకోవడంలేదు.

పాలకుల కనుసన్నల్లో..

మొరం విక్రయాలకు అలవాటుపడిన పలువురు చోటామోటా నేతలేకాకుండా సర్పంచులు ఇదే పనిలో కొనసాగుతున్నారు. వాస్తవానికి ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ఖనిజ సంపదను కాపాడాల్సి ఉన్నా.. వీరి కనుసన్నల్లోనే గుట్టలు కొల్లగొడుతున్నారు. ఓ వైపు మొక్కలు నాటే కార్యక్రమాల్లో పాల్గొంటూనే మరో వైపు మొరం తొలకాలతో గుట్టలను.. వాటిపైఉన్న వృక్షాలను నాశనం చేస్తున్నారు. ఆదిలాబాద్ సమీపంలో ఓ సర్పంచి మొరం తవ్వకాలకోసం సొంత పొక్లెయిన్లు, జేసీబీలనే వాడుతున్నారు. మొరం వ్యాపారంలో ఆరితేరిన ఈయన ఆదిలాబాద్ పట్టణంలో పలు ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. రహదారి పనులకు కూడా టిప్పర్లతో తరలించి సొమ్ముచేసుకుంటారనే ఆరోపణలున్నాయి.

మొరానికి డిమాండు పెరగడంతో..

జిల్లాలో మొరానికి భారీగా డిమాండ్ పెరిగింది. విస్తారంగా రహదారి పనులు మంజూరయ్యాయి. వాటి నిర్మాణాలకు అవసరమవుతున్నా.. అందుకు తగ్గట్లుగా గుత్తేదారులు అనుమతులు తీసుకోలేదు. ఎక్కడ గుట్ట కన్పిస్తే అక్కడ తవ్వేశారు. ప్రస్తుతం ప్రైవేటు నిర్మాణాలకు అవసరం పెరిగింది. కొందరు నేతలు, సర్పంచులుఅమ్మకానికే మొగ్గుచూపుతున్నారు.

★ జిల్లా కేంద్రానికి సమీపంలోని మావల, తలమడుగు, తాంసి, జైనథ్ మండలాలనే లక్ష్యంగా చేసుకుని తవ్వకాలు చేస్తున్నారు. దేవాపూర్, కజ్జర్ల, పొన్నారి ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ మొరం తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రీ పగలూ టిప్పర్ల సహాయంతో తరలిస్తున్నారు. మావల మండలం బైపాస్‌కు సమీపంలో మొరం తవ్వకాలకు అదుపులేదు. అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టి విక్రయిస్తున్నారు. గుట్టలు గట్టలు కనుమరుగయ్యేలా తవ్వేసి ఆదిలాబాద్‌కు తరలిస్తున్నారు. యాపల్‌గూడ, బంగారుగూడ, నిషన్‌ఘాట్ ప్రాంతాల్లోనూ భారీగా తవ్వేశారు.



ఆదిలాబాద్ శివారులో అక్రమంగా మొరం తవ్వకం

★ నార్నూర్ మండల కేంద్రం నుంచి ఉమ్రి వరకు రహదారి విస్తరణ పనులకు అక్రమంగా మొరం వాడుతున్నారు. మాలెపూర్ ఘాట్ నుంచి రోజుకు వంద టిప్పర్ల వరకు తరలిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతమంతా అటవీభూములే కావడం వల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ తవ్వకాలు చేపట్టడానికి వీల్లేదు. తవ్వకాల్లో అనేక భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. వృక్షాలతో నిండిఉన్న పెద్ద గుట్టను సైతం తొలిశారు.

★ ఉట్నూర్ మండలం లాల్‌టెకిడీలో ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేస్తున్నారు. గోపాయిచెరువు నుంచి రహదారి పనులకు తరలించారు. పట్టాభూముల్లోనూ అనుమతులు తీసుకోలేదు.

★ ఇచ్చోడ మండలం బాబుల్‌డో, బోడగుట్ట ప్రాంతాల్లో భారీగా మొరం తరలించారు. రహదారి నిర్మాణ పనులకు గుట్టలను పూర్తిగా కొల్లగొట్టారు. ఆ గుట్ట భౌగోళిక స్వరూపం పూర్తిగా పాడైపోయింది. నేరడిగొండ మండలంలో జాతీయ రహదారికి అనుకొని ఉన్న కుప్టి వద్ద పెద్ద ఎత్తున మొరం తవ్వకాలు జరుపుతున్నారు. ఇక్కడి నుంచి ఇచ్చోడ, బజార్‌హత్నూర్ మండలాలకు కూడా తరలించి సొమ్ముచేసుకుంటున్నారు. సిరికొండ మండల కేంద్రంలోనూ అనుమతుల్లేకుండా తవ్వకాలు జరిపారు.

ఒక్క క్వారీకి కూడా అనుమతి లేదు..

- రవికుమార్, ఏడీ, మైనింగ్

జిల్లాలో మొరం తవ్వకాలకు ఒక్క క్వారీకి కూడా అనుమతి లేదు. జిల్లాలో నడిచేవన్నీ అక్రమక్వారీలే. మొరం తరలిస్తున్న వాహనాలను గుర్తించి జరిమానా విధించాం. మండలాల్లో మొరం తవ్వకాలపైన చర్యలు తీసుకోవాలని అందరు తహసీల్దార్లకు లేఖలు పంపాం.

రూ. కోటి.. లూటీ!

(మొదటిపేజీ తరువాయి)

మింగేసిన వారిపై చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయమై విచారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

గ్రామీణులకు ఉపాధి కల్పించేందుకు కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని తీసుకొచ్చింది. గ్రామంలోని అందరికీ పనులు కల్పిస్తోంది. గ్రామ పరిసరాల్లోనే వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. చాలా గ్రామాల్లో వేసవి కాలంలో పనులు ఉండకపోవడంతో పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటారు. ప్రభుత్వం ఈ వేసవిలో పనులు కల్పించడంతో చాలా వరకు పేదల ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడింది. తాజాగా ప్రభుత్వం పని దినాలను 150రోజులకు పెంచింది. కూలీ రేట్లను పెంచింది. ఇటు పేదలకు ఉపాధిహామీ జీవనభృతిని కల్పిస్తుండగా.. ఇదే అక్రమార్కులకు జేబులు నింపేందుకు సైతం ఉపయోగపడుతోంది. పనులు చేయకపోయినా.. చేసినట్లు దొంగలెక్కలు సృష్టించి ప్రభుత్వ ధనం బొక్కేసిన ఉదంతాలు చోటుచేసుకున్నాయి. కొన్నేళ్ల నుంచి ఈ ఉపాధిహామీ కార్యక్రమం అక్రమార్కులకు వరంలా మారుతూ వస్తోంది. 2005లో ప్రారంభమైన ఈ పథకం ప్రస్తుతం సైతం కొనసాగుతుండగా.. ఇప్పటి వరకు రూ.కోటిన్నర వరకు అక్రమార్కుల పరమైనట్లు లెక్కలు చెబుతున్నాయి. వీటిపై ఎప్పటిప్పుడు విచారణ జరిపించి బాధ్యుల నుంచి సొమ్ము రికవరీ చేయాల్సి ఉండగా ఇప్పటికీ ఈ వ్యవహారం తేలడం లేదు. బాధ్యులైన కొందరిని విధులను తప్పిస్తున్నారనే కానీ వారు మింగేసిన సొమ్మును కక్కించడం లేదు.

వసూలులో వెనుకడుగు.

ఉపాధిహామీలో జరిగిన అక్రమాలను నిగ్గుతేల్చిన అధికారులు దుర్వినియోగమైన నిధులు రాబట్టడంలో విఫలమవుతున్నారు. అక్రమాలను వెలికితీసేందుకు గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బృందం సభ్యులు ప్రతి ఏడాది సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. గ్రామస్థాయిలో సభ ఏర్పాటుచేసి జరిగిన పనుల వివరాలు, వాటికి వెచ్చించిన నిధులు తదితర వివరాలను కూలీలు, క్షేత్ర సహాయలు, అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో విచారణ చేసి నివేదిక రూపొందిస్తారు. అనంతరం వాటిపై మండలాల వారిగా ప్రజావేదికలు ఏర్పాటుచేసి వివరాలు వెల్లడిస్తారు. ఇందులో ఉపాధిహామీలో జరిగిన అవకతవకల వివరాలు తెలుపుతారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కలిపి రూ.కోటి వరకు ప్రజాధనం వృథా అయినట్లు స్పష్టమైంది. అక్రమాలకు పాల్పడిన వారిలో పీఓలు, అదనపు పీఓలు, ఏఈలు, సాంకేతిక సహాయకులు, వర్క్‌ఇన్స్‌పెక్టర్లు, సీఓలు, క్షేత్రసహాయకులు, ఈసీఎస్‌లు, సర్పంచులు, వీఓలు, బీపీఎంలు, గ్రూపు లీడర్లు, మేటీలు, ఇతరులు ఉన్నారు. ఈ పథకంలో జరిగిన అక్రమాలను పూర్తిస్థాయిలో విచారణ చేసేందుకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేస్తోంది. త్వరలోనే బృందం సభ్యులు జిల్లాకు వచ్చి విచారణ ప్రారంభించనుంది.

బినామీ పేర్లు.. కొలతల్లో తేడాలు



ఇచ్చోడ: ఇచ్చోడ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 2016-17కు సంబంధించిన ఉపాధిహామీ పనుల నిర్వహణ తీరుపై శనివారం అదనపు డ్వామా పీడీ శ్రీధర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. కేశవ్‌పట్నంలో చనిపోయిన వారి పేరిట సైతం బిల్లులు రూ.600 తీసుకున్నట్లుగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. కొన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు తెలియకుండా వేరే రైతుల చేన్లలో పనులు నిర్వహించారని ఆరోపించారు. సిరికొండ, ఇచ్చోడ మండలంలోని గుండాల, మొక్రా, సోంపల్లి, ఇచ్చోడ, పొన్న, అడెగామ, సిరికొండ, సిరిచెల్మ, తలమద్రి, మల్యాల, నేరడిగొండ(జి), గేర్జం, అడెగామ గ్రామాల్లో రూ.3.56 కోట్లతో చేపట్టిన పనుల్లో కొలతల్లో తేడాలు ఉన్నాయి. బినామీ పేర్లు అధికంగా ఉన్నాయి. మండలంలో రూ. 5 లక్షల వరకు ఉపాధిహామీ నిధులు దుర్వినియోగమైనట్లు తెలిపారు.

14 మందిపై క్రిమినల్ కేసులు

- రాజేశ్వర్‌రాఠోడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

ఉపాధిహామీ పథకంలో భాగంగా నిధులు దుర్వినియోగం చేసిన 14 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నాం. అక్రమాలకు పాల్పడిన వారి నుంచి నిధులు రికవరీ చేపడుతున్నాం. ఉపాధి నిధులపై ప్రభుత్వం విచారణ కమిటీ వేస్తోందని పత్రికల్లో చదివాం. అధికారికంగా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు మాత్రం రాలేదు.



మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్

★ 'ఉన్మత' మూకీ లఘు చిత్రంతో ఆకట్టుకున్న వడ్యాల్ యువత

★ యూట్యూబ్‌లో మంచి ఆదరణ



చిత్రంలోని పాత్రల్లో వడ్యాల్ యువకులు హరీష్, శ్యాం, రాము

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే

సినిమా అయినా.. లఘు చిత్రం అయినా మొదటగా గుర్తుకు వచ్చేవి మాటలు, పాటలు.. వీటితో హిట్టయినవి కోకొల్లలు.. కానీ లఘుచిత్రాన్ని కేవలం మూకీ పద్ధతిలో(మాటల్లేకుండా) అర్థమయ్యేలా షార్ట్‌ఫిల్మ్‌ను తీశారు లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్ యువకుడు హరీష్. దర్శకుడు కావాలన్న కలను సాకారం చేసుకోవాలన్న చిన్న లక్ష్యంతో.. సమాజంలో జరుగుతున్న ప్రత్యక్ష సంఘటనలను ఆధారం చేసుకుంటూ కథను రూపొందించారు. లఘుచిత్రాన్ని వడ్యాల్ గ్రామంలోనే తన స్నేహితుల సహకారంతో నిర్మించి పూర్తిచేశారు. వీరు తీసిన చిత్రానికి యూట్యూబ్‌లో మంచి ఆదరణ లభించింది. అధికంగా వీక్షించి వీరి నటనను అభినందించారు. మాటల్లేకుండా నటన ద్వారానే షార్ట్‌ఫిల్మ్ తీసిన వడ్యాల్ యువకుడు హరీష్‌పై కథనం..

వడ్యాల్ గ్రామానికి చెందిన యువకుడు హరీష్ దర్శకుడు కావాలన్న ఉద్దేశంతో తరచూ సినిమాలపై ఆసక్తిని పెంచుకున్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలను ఆసక్తిగా తిలకిస్తారు. అయితే సమాజంలో జరుగుతున్న క్రైంను దృష్టిలో ఉంచుకొని కథను రూపొందించారు. అమ్మానాన్నలు లేని ఓ యువకుడు ఓ అమ్మాయిని ప్రేమిస్తే.. ఆ అమ్మాయి యువకునికి అమ్మానాన్నకంటే ఎక్కువగా ప్రేమించి చక్కగా చూసుకుంటుంది. ఇటువంటి సమయంలో అమ్మాయిని ఓ విలన్ హతమారుస్తారు. అమ్మాయి లేనిలోటును గుర్తుచేసుకుంటూ విలన్‌ను చంపాలన్న కసితో ఉన్మాదిగా మారుతారు. ఈ సన్నివేశాలన్నీ కూడా కేవలం మాటల్లేకుండా నటనతో అద్భుతంగా తీయటం.. చూసే వారు సైతం అంతే ఆసక్తిగా చూడటం వల్ల మంచి గుర్తింపు వచ్చింది. లఘుచిత్రాన్ని చూస్తున్నంతసేపు ఇతర ప్రదేశాల్లో తీసారమేనన్న భావన కలుగుతుంది. కానీ స్థానికంగా వడ్యాల్ గ్రామంలోని కొన్ని ప్రదేశాలను ఎంచుకొని నెలరోజుల పాటు కష్టపడి దీన్ని పూర్తిచేశారు. యూట్యూబ్‌లో చేర్చటం ద్వారా వీరికి చక్కని గుర్తింపు దక్కింది.

నటనలో జీవించారు..

హరీష్ కథను అనుకున్నప్పుడు పాత్రదారుల కోసం అన్వేషించారు. ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా స్నేహితుల సహాయాన్ని కోరారు. ఇందుకోసం వారిలోని ప్రతిభను గుర్తించి వారినే నటనకు ప్రోత్సహించారు. ఎవరు ఏ పాత్ర పోషించాలో కథలోని సన్నివేశాలను వారికి వివరించారు. అందరూ సమ్మతించటంతో అనుకున్నదానికంటే చక్కగా నిర్మించేందుకు అవకాశం దక్కింది. పాత్రదారులుగా వడ్యాల్ గ్రామానికి చెందిన పోలాస శ్యాం, రాము, భీమన్న, చంద్రయ్య, రాజు, కెమెరామెన్ సాయికిరణ్‌రాజు, బ్యాగ్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రాస్ లక్కా వ్యవహరించారు.



చిత్రంలోని ఓ సన్నివేశం

మరో భాగాన్ని తీసేందుకు సిద్ధమవుతున్నాం..

- హరీష్, యువకుడు, వడ్యాల్



ఉన్మత చిత్రాన్ని మొదటిబాగంలో మాటల్లేకుండా కేవలం నటనతోనే అర్థమయ్యేలా తీశాం. మొదటి బాగంలో దాదాపు 12 నిమిషాల పాటు సన్నివేశాలతో రూపొందించారు. రెండో భాగంలో మరో 15నిమిషాల పాటు నిర్మిస్తాం. షార్ట్‌ఫిల్మ్ తీయాలన్న ఆలోచనతో కథను సిద్ధం చేశాను. కుటుంబ సభ్యులు, మిత్రుల సహకారంతో నిర్మించాం. స్థానికంగా ఉన్న గుడిసె, ఇళ్లను, ప్రాంతాన్ని ఎంచుకొని అందుకు తగ్గట్లుగా నిర్మించాం. త్వరలోనే మరో బాగాన్ని పూర్తిచేస్తాను. దర్శకున్ని కావాలన్న కళను నెరవేర్చుకుంటాను.

అరచేతిలో ఆటలు... ఒత్తిడిలో కనుపాపలు!





మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే

గతంలో చిన్న పిల్లలు అన్నం తినాలంటే చందమామను చూపిస్తో... లాలి పాటలు పాడుతూనో తినిపించాల్సి వచ్చేది. తరం మారింది.. సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. పిల్లల చేతికి చరవాణి ఇస్తేగానీ నోట్లోకి ముద్దపోని విధంగా తయారైన కాలం. చందమామ కథలు, తాతయ్య, అమ్మమ్మలు చెప్పే కబుర్లు కనుమరుగయ్యాయి. ఇప్పటికే టీవీలకు, వీడియోగేమ్స్‌లకు అలవాటు పడిపోయిన చిన్నారులకు స్మార్ట్ మొబైల్ ఫోన్లు మరింత దగ్గరవుతున్నాయి. దీంతో చిన్నారుల్లో శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తే ప్రమాదం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ఎక్కువ సమయం టీవీల ముందు, సంగణకాలు, చరవాణులు, ట్యాబ్‌లతో ఆటలాడటంతో చిన్న వయస్సులోనే దృష్టిలోపం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్నారులను వీలైనంతగా బుల్లితెర ఆటలకు దూరంగా ఉంచి మైదానం ఆటలు ఆడించటం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి శారీరకంగా బలంగా తయారవుతారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సామాజిక మధ్యమాల ద్వారా బ్లూవేల్ క్రీడ విస్తృతంగా వ్యాపిస్తున్న తరుణంలో జిల్లాలోని చిన్నారులు, యువత ఈ ఆటల మోజులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'న్యూస్‌టుడే' కథనం..

✤ సంగణకం, స్మార్ట్‌ఫోన్లకు అత్తుకుపోతున్న చిన్నారులు..

✤ నేత్రాలు, శారీరక రుగ్మతలపై ప్రభావం ఉంటుదంటున్న వైద్యులు

✤ గుబులు రేపుతున్న 'బ్లూవేల్'

తల్లిదండ్రులే కొనిస్తున్నారు.. మైదానాల ఆటలు మర్చిపోతున్నారు..

ఒకప్పుడు ఇంట్లో అందరికీ కలిపి ఒక ఫోన్ ఉండేది. ప్రస్తుతం ఇంట్లో వ్యక్తులు ఎందరుంటే అన్ని ఆధునిక చరవాణులు. తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లను కొనివ్వటంతో పాటు దగ్గరుండి ఆటలను నేర్పిస్తున్నారు. వీడియోగేమ్‌లను చాలా బాగా ఆడుతున్నారని చూసి మురిసిపోతున్నారు. యువత కూడా క్షణం ఖాళీ సమయం దొరికిందంటే చాలు ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో చిట్‌చాట్‌లతో పాటు ఆటలాడుతూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు. పెద్దలను చూసి చిన్నారులు వారి బాటలోనే వెళ్తున్నారు. ఆటవస్తువుల సామగ్రి కంటే వీడియోగేమ్స్ ఎక్కువగా అమ్ముడుపోతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారంటే వీటి ప్రభావం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. మైదానాలతో పాటు ఇండోర్ ఆటలు ఆడే చిన్నారులు రానురాను తగ్గిపోతున్నారు. పాఠశాలకు సెలవు దినం వచ్చిందంటే చాలు మైదానాలు చిన్నారుల ఆటపాటలతో కళకళలాడేవి. మొబైల్ ఫోన్లలో ఎప్పుడైతే ఆటలు మొదలయ్యాయో అప్పటి నుంచి మైదానాలు వెలవెలబోతున్నాయి..





ఇలాంటి ఆటలను మరచిపోతున్నారు..

'దేశంలో రెండువారాల వ్యవధిలో 12 నుంచి 19 ఏళ్ల వయస్సువారు ఆరుగురికిపైగా బ్లూవేల్ ఆట ఆడుతూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. రష్యా, చైనా, సౌదీఅరేబియా, బ్రెజిల్, అర్జెంటీనా, చిలీ, ఇటలీ వంటి దేశాల్లోనూ యుక్తవయస్కుల మరణాలు నమోదయ్యాయి.'

'వివాదాస్పద అంతర్జాల ఆత్మహత్యల క్రీడ 'బ్లూవేల్'. ఈ ఆటలు ఆడుతూ చిన్నారులు ఆత్మహత్యలకు పాల్పడటంపై ఇటీవల దిల్లీ హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.'

'బ్లూవేల్ క్రీడకు సంబంధించిన సమాచారాన్ని గుర్తించేందుకు హాట్‌లైన్‌నుగానీ, వెబ్ పోర్టల్‌నుగానీ ఏర్పాటు చేయాలని నాస్కామ్, భారత డేటా భద్రత మండలి పేర్కొంటూ, తల్లిదండ్రులు, పాఠశాలలు, కళాశాలన్ని అప్రమత్తం చేయాలని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖకు సూచించింది.'

'ప్రాణాంతక క్రీడైన బ్లూవేల్‌కు సంబంధించిన అనుసంధానాల్ని తొలగించాలని వారం రోజుల కిందట కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ అంతర్జాల దిగ్గజాలు గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, మైక్రోసాఫ్ట్, యాహూలను ఆదేశించింది'

'బ్లూవేల్ క్రీడ కారణంగా అసంబద్ధ ప్రవర్తనతో ఉండే చిన్నారులపై అప్రమత్తంగా ఉండాలంటూ జాతీయ చిన్నారుల హక్కుల పరిరక్షణ కమిషన్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు సూచించింది.'

నేత్ర సమస్యలు తలెత్తే ప్రమాదం

- యశ్వంతరావు, నేత్రవైద్య నిపుణులు, మంచిర్యాల



చాలామంది చిన్నారులకు చిన్న వయస్సులోనే కంటి అద్దాలు వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం టీవీ ఎక్కువగా చూడటం. కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్‌లలో ఆటలాడటమే. టీవీలు దూరంగా చూస్తున్నా కంటికి చాలా దగ్గరగా ఫోన్‌లు పెట్టుకొని ఆటలాడుతున్నారు. పోషకాలతో కూడిన కూరగాయలు తినకుండా పిజ్జా, బర్గర్‌తో పాటు ఇతర ఆహారపదార్థాలను తినటం కూడా పిల్లల అనారోగ్యానికి కారణమవుతున్నాయి.

కార్టూన్ నెట్‌వర్క్ ఛానెళ్లు... ట్యాబ్ ఆటలు

చిన్నారులు ఇంట్లో ఉన్నారంటే కార్టూన్ నెట్‌వర్క్ ఛానెళ్లకు అతుక్కుపోతున్నారు. ఇవి చూస్తే కానీ అన్నం తినమని మొండి పట్టుపట్టే వారు లేకపోలేదు. ఇక కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లలో క్యాండీక్రష్, టెంపుల్‌రన్, సబ్‌వే సర్ఫర్స్ వంటి ఆటలతో పిల్లలు బాహ్య ప్రపంచాన్నే మరచిపోతున్నారు. జెటెక్స్, పోగో, చోటాభీమ్‌లతో పాటు వీడియోగేమ్ ఆటలు చిన్నారులను అమితంగా ఆకర్షిస్తున్నాయి. మైదానం ఆటలు, పుస్తకపఠనానికి దూరమవుతున్న చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలపై దీని వల్ల తీవ్రమైన ప్రభావం పడుతుంది.



ఎదుగుదలపై ప్రభావం

- సురేష్‌కుమార్. పిల్లల వైద్యనిపుణులు ,మంచిర్యాల



చిన్నపిల్లల మానసిక, శారీరక ఎదుగుదల మైదాన ఆటలపైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం పాఠశాలల్లో మైదానాలు లేకపోగా ఆటలు కూడా ఆడిపించటం లేదు. పిల్లలు టీవీలకు, స్మార్ట్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. దీని ప్రభావం పిల్లలపై ఉంటుంది. చురుకుదనం తగ్గటంతో పాటు సోమరితనం, అలసట పెరిగే ప్రమాదం ఉంది. చిన్నవయస్సులోనే ఊబకాయం సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఈ ఆటలు ఒక వ్యసనంలా మారి చదువుకు విఘాతం ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. పిల్లలను నొప్పించకుండా వారిని నెమ్మదిగా వీడియోగేమ్స్‌కు దూరం అయ్యేలా తల్లిదండ్రులు నచ్చజెప్పాలి.


20లోనే 60లా మారుతారు..

- శ్రీకాంత్‌రెడ్డి, డీఎస్‌డీవో



గిల్లిదండ, గోలీలు, క్యారమ్, చెస్, ఫుట్‌బాల్, క్రికెట్, కబడ్డీ ఇలా ఏ ఆటైనా చిన్నారులు ఆడారంటే వారిలోని శరీరాకృతి వయస్సుకు తగ్గట్టుగా ఉంటుంది. మైదానంలో నలుగురితో ఆటలాడటం వల్ల వారిలో సమష్టి తత్వం పెరుగుతుంది. ఇంట్లో ఒంటరిగా వీడియోగేమ్స్ లాంటి వాటికి అలవాటైతే పిల్లల మానసిక పరిస్థితిలో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. మైదానం ఆటలు ఆడని చిన్నారులు భవిష్యత్తులో 20 సంవత్సరాల వయస్సులోనే 60 ఏళ్లవారిగా మారి అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంటుంది. పాఠశాలల్లో, ఆరుబయట మైదానాల్లో పిల్లలు నిత్యం కనీసం రెండు గంటలైనా ఆటలాడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

అమ్మ ఒడి.. ఆనంద ఒరవడి



✦ గర్భిణులకు తోడుగా 102

✦ సురక్షితంగా ఇంటికి చేరవేస్తున్న వాహనాలు

✦ 6 చోట్ల సేవలు ప్రారంభం

✦ మరింత విస్తరిస్తే పేద మహిళలకు ప్రయోజనం

బేల, న్యూస్‌టుడే

ప్రసవ, మరణాల నియంత్రణలో భాగంగా తల్లీబిడ్డల సంరక్షణకు ప్రభుత్వం అన్నివిధాలుగా సాయం చేస్తోంది. మెరుగైన వైద్యసేవల్లో భాగంగా 108, 104 వాహనాల మాదిరిగా ప్రత్యేకంగా గర్భిణుల కోసం 102 అమ్మఒడి పేరుతో వాహనాలను ప్రారంభించింది. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గర్భిణులను నెలవారీగా పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు, ప్రసవ అనంతరం తల్లీబిడ్డలను ఇంటికి సురక్షితంగా వాహనాలు చేరవేస్తున్నాయి. నిరుపేద మహిళలకు వీటి సేవలు తోడుగా నిలుస్తున్నాయి. వాహనాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం 102 సంఖ్య కేటాయించారు. జిల్లాలో అమ్మఒడి వాహనాలతో గర్భిణులకు చేకూరుతున్న ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' కథనం.

ప్రసవ మరణాలు సున్నశాతానికి పడిపోవాలని, భావితరం ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల కోసం ప్రత్యేక పథకాలు అమలుచేస్తోంది. గర్భిణులకు రూ.12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు నవజాత శిశువులకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేస్తున్నారు. నెలవారీగా పరీక్షలకు వచ్చే గర్భిణులు, ప్రసవ అనంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా చేర్పించేందుకు 102 వాహనాలు ప్రారంభించింది. ఆదిలాబాద్ జిల్లాకు 6 వాహనాలు కేటాయించింది. అత్యధిక ప్రసవాలు నమోదయ్యే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మారుమూల ఏజెన్సీ గిరిజనులను దృష్టిలో ఉంచుకుని తొలివిడతలో ఆరుచోట్ల వీటిని కేటాయించారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్, బేల, తలమడుగు, బజార్‌హత్నూర్, బోథ్, ఉట్నూర్ మండలాలను ఎంపిక చేశారు. డిసెంబర్ 28 నుంచి వాహనాల సేవలు అందుబాటులో వచ్చాయి. పీహెచ్‌సీలకు అనుసంధానం చేస్తూ వాహనాలను కేటాయించారు. వాహనంతో పాటు పైలెట్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు.



బేల మండలం కరోణి నుంచి స్కానింగ్ పరీక్షల కోసం రిమ్స్ తరలిస్తున్న గర్భిణుల వివరాలు రికార్డులో నమోదు చేస్తున్న పైలట్ పవన్



బేల పీహెచ్‌సీలో ప్రసవం అనంతరం తల్లీబిడ్డను వాహనంలో కూర్చొబెట్టిన పైలట్ పవన్

ప్రతి నెలా 9న గర్భిణులకు పరీక్షలు

సెలవు రోజూ వస్తే మినహా ప్రతినెలా 9వ తేదీన అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తారు. ఇక్కడ ఆరు రకాల పరీక్షలు నిర్వహిస్తారు. ఆయా గ్రామాల వారీగా గర్భం దాల్చి మహిళల వివరాలు ఆశాకార్యకర్త, ఏఎన్ఎం వద్ద అందుబాటులో ఉంటాయి. పరీక్షలు నిర్వహించే రోజు అమ్మఒడి వాహనం వస్తుందని రెండోరోజుల ముందే సమాచారం ఇస్తారు. ఆ రోజు ఉదయం నుంచి అమ్మఒడి వాహనం గర్భిణులను ఆయా ఆసుపత్రులకు తీసుకొచ్చి చికిత్స అనంతరం ఇళ్లకు చేరవేస్తుంది. కొన్ని పీహెచ్‌సీల్లో గర్భిణులు పెద్దసంఖ్యలో రావడంతో ఒక వాహనం సరిపోవడం లేదు. ఒకేరోజు పరీక్షలు ఉండటంతో అన్నీ గ్రామాలకు ఒకేసారి వాహనం వెళ్లడం కష్టమవుతోంది. వీటి సేవలను మరింత పెంచాల్సిన అవసరముంది.

రిమ్స్‌కు అమ్మఒడి వాహనమే

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకుంటున్న గర్భిణుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రాథమిక కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ సేవలు అందుబాటులో లేవు. అయిదు, ఏడు నెలలు నిండిన గర్భిణిలకు స్కానింగ్ పరీక్షల కోసం తప్పనిసరిగా రిమ్స్‌కు వెళ్లాలి. అమ్మఒడి వాహనం తోడుగా నిలుస్తుంది. ఇలా ఎంత మంది గర్భిణులున్నా వారందరికి సకాలంలో స్కానింగ్ పరీక్షలు నిర్వహించేందుకు తోడుగా నిలుస్తోంది. దీంతో పేద, గిరిజన గర్భిణులు ఆర్థిక భారం తగ్గిపోవడంతో పాటు కడుపులో ఉన్న బిడ్డ కదలికలు ఎలా ఉందో సులువుగా తెలుసుకుంటున్నారు.

మరింత విస్తరించాలి

అమ్మఒడి సేవలను వినియోగించుకునేందుకు 102కు ఫోన్ చేస్తే అందుబాటులో ఉంటుంది. అత్యవసర సేవల కోసం కాకున్నా గర్భిణులకు నెలవారీ పరీక్షలు, ప్రసవానంతరం ఇంటికి చేరవేసేందుకు ఉపయోగపడుతున్నాయి. మారుమూల గ్రామాల్లో సమయానికి చేతిలో డబ్బులు లేక ఆసుపత్రులకు రాని గర్భిణులు ఎందరో ఉన్నారు. ఆసుపత్రి ముఖం చూడక ఇంటి వద్దే ప్రసవాలు జరిగి మృత్యువాత పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి వారి కోసం అమ్మఒడి వాహనం ఎంతో మేలు చేస్తోంది. వీటి సేవలను అన్నీ గ్రామాలకు విస్తరించాలి. పీహెచ్‌సీ ఒక వాహనం కాకుండా రెండు, మూడు వాహనాలు కేటాయిస్తే సేవలు అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశముంది.



వైద్య పరీక్షల కోసం పీహెచ్‌సీకి వచ్చిన గర్భిణులు

ప్రతి నెలా వాహనంలో పరీక్షల కోసం

- మాన్కుబాయి, కరోణి(బి)



మాది బేల మండలం కరోణి(బి) గ్రామం ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భిణిని. మూడో నెల నుంచి బేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నా. ప్రతినెలా 9వ తేదీన గ్రామానికి వచ్చే అమ్మఒడి వాహనంలో వచ్చి పరీక్ష అనంతరం వాహనంలో సురక్షితంగా ఇంటి వెళ్తునా. నాలాంటి పేద గర్భిణులకు వాహనం ఎంతో తోడుగా ఉంటోంది. ఆర్థిక ఇబ్బందులు తప్పాయి. బేల మండలంలో వాహనం సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారని పైలెట్ పవన్ తెలిపారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- శశికాంత్, జిల్లా సమన్వయకర్త, ఈఎంఐ



ఇంటి ప్రసవాలు తగ్గించి, రవాణా సౌకర్యాలు లేని గిరిజన గ్రామాల్లో అమ్మఒడి సేవలు అందుబాటులో ఉన్నాయి. నెలవారీగా పరీక్షల నిమిత్తం పీహెచ్‌సీలకు తీసుకెళ్లి, వైద్యచికిత్సల అనంతరం గ్రామాల వారీగా వారి ఇళ్లలో వాహనంలో సురక్షితంగా ఉచితంగా చేరవేస్తున్నాయి. పీహెచ్‌సీల్లో ప్రసవానంతరం తల్లీబిడ్డలతో పాటు తల్లి సామగ్రిని సైతం వాహనాల్లో తీసుకెళ్లి అప్పగిస్తున్నాం. దీంతో వారికి రవాణా, ఆర్థిక భారం తగ్గింది. వీటి సేవలను గర్భిణులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. త్వరలో వీటి సేవలను విస్తృతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.

ఆ ఇళ్లు.. హరిత వనాలు

*** ఆవరణలో మొక్కలు, పండ్ల మొక్కల పెంపకం * పచ్చదనంతో ఆకట్టుకుంటున్న నివాసాలు**



ఇంటి ఆవరణలో బెండవనం, కొబ్బరిచెట్లు

ఇచ్చోడ, న్యూస్‌టుడే:

మొక్కలంటే వారికి అమితాసక్తి. ఒక కొత్త మొక్క కనిపిస్తే చాలు పాలిథిన్ వారి వెంట తెచ్చుకుంటారు. ఇంటి పరిసరాలు, ఆవరణలో నాటుతారు. రకరకాల పూల మొక్కలు, అలంకరణ, నీడనిచ్చే, పండ్లు, ఔషధ గుణాలు కలిగిన చెట్లు ఇచ్చోడ మండలంలోని పలువురి ఇళ్లలో దర్శనమిస్తున్నాయి. ఇళ్ల ముందున్న ఖాళీస్థలాల్లో కూరగాయల మొక్కలు నాటుతున్నారు. ఆరోగ్యకర ఆహారానికి ప్రాధాన్యమిస్తున్నారు. మొక్కలతో పాటు కూరగాయల పెంపకంతో గృహాశోభకు మరింత వన్నె తెస్తోంది. పర్యావరణానికి కృషి చేస్తున్న పలువురిపై 'న్యూస్‌టుడే' కథనం..

మొక్కలు, కూరగాయలకు స్థలాన్ని కేటాయించారు



మొక్కలకు నీళ్లు పోస్తున్న బండారి పోసాని భార్య

ఇచ్చోడ మండలం సిరిచెల్మకు చెందిన ఉపాధ్యాయురాలు బండారి పోసాని ఇంటి నిర్మాణ సమయంలో ముందస్తుగా ప్రణాళిక రూపొందించారు. కూరగాయలు, వివిధ రకాల మొక్కల కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించారు. రకరకాల మొక్కలు పెంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కూరగాయలు వంకాయ, బీర, బెండ, మిర్చి, టమాట, చిక్కుడు తదితర కూరగాయలు పెంచుతూ ఇంటి కూరగాయలనే వాడుతూ ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యకర ఆహారానికి ప్రాధాన్యమిస్తున్నారు. వారి ఇంటి చుట్టూ కొబ్బరి చెట్లు, పూలమొక్కల పెంపకాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోతుంటారు. కూరగాయల పెంపకానికి రక్షణగా ముళ్ల కంచెను దడిగా నిర్మించారు. నిత్యం బండారి పోసానితో పాటు ఆమె కోడలు శివనందిని పర్యావరణంపై మక్కువతో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుంటారు. నిత్యం వాటికి నీళ్లతో పాటు కలుపు మొక్కలు తీయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యం ఉంటుందని పేర్కొన్నారు.



మొక్కలకు నీళ్లు పోస్తున్న బండారి పోసాని కోడలు శివనందిని

పర్యావరణ ప్రేమికులు



ఇంటి ఆవరణలోని మొక్కలకు నీళ్లు పడుతున్న జాదవ్ శాంతాబాయి, సంతోష్

ఇచ్చోడ మండల కేంద్రం సాయినగర్‌కు చెందిన జాదవ్ శాంతాబాయి, సంతోష్ అనే ఉపాధ్యాయ దంపతుల ఇంటిని చూస్తే పచ్చదనం పర్చుకుని అందమైన మొక్కలు దర్శనమిస్తుంటాయి. కూరగాయలు, పండ్లు, అలంకరణ, పూల మొక్కలు నాటారు. ఇంటి బయట గోడకు సైతం అశోక, కొబ్బరి చెట్లు ఏపుగా పెరిగి పచ్చదనంతో పాటు నీడ, గాలినిస్తున్నాయి. వీరి మొక్కల పెంపకం తీరు కాలనీలో ప్రత్యేకంగా నిలుస్తుంది.

ఇంటి ఆవరణలో ఇప్పటికే ఏపుగా పెరిగిన కొబ్బరిచెట్లు, అరటి, తులసి, కలబంద, గులాబీ, మల్లె, మందారం, గడ్డి, తీగజాతి పూల మొక్కలు ఉన్నాయి. ఆరేళ్లుగా శ్రమిస్తే ప్రస్తుతం కొబ్బరి, అశోక, ఇతర చెట్లు పెరిగి ఆహ్లాదాన్ని పంచడం చూస్తుంటే ఎంతో హాయిగా అనిపిస్తుందని వారు తెలిపారు. రోజూ ఉదయం కనీసం 15 నుంచి 20 నిమిషాలు కేటాయిస్తామని చెప్పారు. నీళ్లు, పిచ్చిమొక్కలను తొలగించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల ఎంతో హాయిగా ఉంటుందని వారు పేర్కొన్నారు.





ఇంటి ఆవరణలో ఏపుగా పెరిగిన అందమైన మొక్కలు

65 రకాల మొక్కలతో నందనవనమే



ఇచ్చోడ మండలం అడెగామ(కె)లో ఏపుగా పెరిగిన మొక్కలు

ఇచ్చోడ మండలం అడెగామ(కె) గ్రామానికి చెందిన నల్లా అనిత, ధర్మన్న దంపతులు తమ ఇళ్లు చిన్నగా నిర్మించుకున్న వాకిలి, మొక్కల కోసం ఎక్కువ స్థలాన్ని వదిలారు. పర్యావరణం, పచ్చదనం కోసం వారి ఇంటి ఆవరణలో 65 రకాల మొక్కలు కనిపిస్తాయి. మూడేళ్ల కిందట పచ్చగా మారుతుండడంతో హరితగృహంగా దర్శనమిస్తుంది. నందివర్ధనం, గులాబీలు నాలుగు రకాలు, మందార, నూరుపూల మొక్క, వేప, దానిమ్మ, కలబంద, ఉసిరి, సపోట, నిమ్మ, జామ, బంతి, మల్లె, సన్నజాజి, షోచెట్లు ఆరు రకాలతో పాటు కూరగాయలు వంగ, టమాట, కొత్తిమీర, మెంతి, బెండకాయ, గోరుచిక్కుడు, దొండ, అల్లం, కరివేపాకు తదితరమైనవి దర్శనమిస్తాయి. మొక్కల పెంపకం అంటే మాకు చాలా ఇష్టం. ఆదిలాబాద్, నిర్మల్ వెళ్లినప్పుడు అక్కడ విక్రయించే రకరకాల అందమైనవి, కొత్తగా అగుపించిన మొక్కలను తెచ్చి నాటుతాం. వాటికి ఎరువులు సైతం వేస్తామని చెబుతున్నారు. రెండు పూటలా నీటిని వేస్తామని చెబుతున్నారు. మొక్కల వల్ల మానసిక ఆరోగ్యం, ఆలోచన స్థిరత్వం పెరుగుతుందని ధర్మన్న తెలిపారు.



మొక్కలకు నీళ్లు పడుతున్న ధర్మన్న

కంకిపాడులో అలరించిన జిల్లా కళాకారులు



శిక్షకురాలితో కలిసి నృత్యభంగిమలో కవిత శిష్యబృందం

శాంతినగర్, న్యూస్‌టుడే: అన్నమయ్య పదనృత్య యజ్ఞంలో భాగంగా కంకిపాడులో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లాకు చెందిన కళాకారులు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శ్రీమువ్వ గోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్యప్రదర్శనలో నృత్యమాల నాట్య అకాడమీకి చెందిన ఏకవీర శిష్యబృందం, కవిత శిష్యబృందం కళాకారులు నృత్య భంగిమలతో ఆకట్టుకున్నారు. అన్నమయ్య కీర్తనలపై శ్రీవేంకటేశ్వరస్వామి వేషధారణలు, శాస్త్రీయ నృత్యాలతో అలరించారు. ఇందులో పాల్గొన్నందుకు జిల్లాకు చెందిన శిక్షకులు ఏకవీర, కవితకు కళాసారథి, తమ 30మంది శిష్య బృందానికి కళామయూరి పురస్కారాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందించింది.



శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో జిల్లా కళాకారిణులు

డీడబ్ల్యూఓగా బాధ్యతలు స్వీకరించిన సిడాం దత్తు



సిడాం దత్తును సన్మానిస్తున్న ముజీబ్

ఎదులాపురం: జిల్లా మైనారిటీ అధికారి(డీడబ్ల్యూఓ)గా సిడాం దత్తు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ డీడబ్ల్యూఓగా పని చేసిన నదీముల్లాఖాన్‌పై పలు అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో దత్తును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. సిడాం దత్తు గతంలో నేరడిగొండ, ఆదిలాబాద్, లోహెస్రా, ముధోల్ తహసీల్దార్‌గా పని చేశారు. ఆయనకు ఆరు నెలల క్రితం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించగా ఇటీవల డీడబ్ల్యూఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఉర్దూ గ్రంథాలయ నిర్వాహకుడు ముజీబ్‌తో పాటు పలు ఉర్దూ మాధ్యమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపళ్లు మహబూబ్ మొహిఉద్దీన్, జార్జ్, తదితరులు పూల మాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించడంతో పాటు అభినందించారు. మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేసి వారికి లబ్ధి చేకూర్చుటంతో పాటు పారదర్శకంగా వ్యవహరిస్తానని సిడాం దత్తు పేర్కొన్నారు. అయితే మైనార్టీలు కూడా వారి

28న కేజీబీవీ సమస్యలపై ధర్నా

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: యూటీఎఫ్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈనెల 28న పాలనా ప్రాంగణం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకట్, కె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనాలు పెంచకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓలు, సీఆర్టీలు, మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రారంభమైన భౌతిక, రసాయనశాస్త్ర కార్యశాల

ప్రయోగాల్లో మెలకువలు నేర్చుకున్న ఉపాధ్యాయులు

ఆదిలాబాద్ అర్బన్: ఉపాధ్యాయులకు ప్రయోగాల్లో మెలకువలు, మేధోసంపత్తిని పెంపొందించేందుకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన భౌతిక, రసాయనశాస్త్ర కార్యశాల శనివారం ప్రారంభమైంది. స్థానిక ఎస్టీయూ భవన్‌లో జిల్లా భౌతిక, రసాయనశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భౌతిక,రసాయనశాస్త్రంలో ప్రయోగాల చేసేందుకు ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు వీటి పట్ల అనుభవం కలిగి ఉంటే విద్యార్థులతో ప్రయోగాలు చేయించడం సులువుగా మారడంతో పాటు వారిలో విషయ పరిజ్ఞానం పెంపొందించవచ్చని సూచించారు. అనంతరం సబ్జెక్టు నిపుణుడు భానుప్రసాద్ ఆయా విషయాల్లో ప్రయోగాలను చేసే విధానం గురించి వివరించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి పాఠ్యాంశాల్లో ఉన్న ప్రయోగాలను స్వయంగా చేశారు. ఈ కార్యక్రమం ఆదివారం సైతం కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపవిద్యాధికారి రాథోడ్ శ్యాంరావు, భౌతిక,రసాయనశాస్త్ర ఫోరం జిల్లాఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్, చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘాల నేతలు దారట్ల జీవన్, ఎ.వెంకట్, వినోద్‌రెడ్డి, చిల్క విలాస్, సోగల సుదర్శన్, జిల్లాలోని భౌతిక,రసాయనశాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారు.




జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మనీష



ప్రయోగాలు చేస్తున్న ఉపాధ్యాయులు

ఊర్జమిత్ర.. విద్యుత్తు సమాచారం మీ చెంత



చెన్నూరులోని విద్యుత్తు ఉపకేంద్రం

- కోతల వివరాలతో చరవాణికి సంక్షిప్త సందేశం
- అందుబాటులోకి చరవాణి యాప్


చెన్నూరు, న్యూస్‌టుడే

గతంలో.. ఏ ఉపకేంద్రం పరిధిలో ఎప్పుడు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందో కేవలం ప్రసార మాధ్యమాల ద్వారానే తెలిసేది. ఇకపై ఆ సమస్య ఉండదు. సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటున్న విద్యుత్తు సంస్థ.. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు సరికొత్త చరవాణి యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఊర్జమిత్ర(అర్బన్ జ్యోతి అభియాన్) పేరుతో దీన్ని రూపొందించింది. దీంతో ఇకపై విద్యుత్తు సమాచారం వినియోగదారుల మునివేళ్లపైనే ఉంటుంది. విద్యుత్తు సరఫరాలో అంతరాయం, విద్యుత్తు బిల్లులు, ఛార్జీల పెంపు తదితర వివరాలను వినియోగదారులు దీని ద్వారా తెలుసుకోవచ్చు. వినియోగదారులు ఒకసారి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు తమ ఫీడర్ పరిధిలోని విద్యుత్తు సమాచారం, బిల్లుల చెల్లింపు, విద్యుత్తు కోతల వివరాలను క్షణాల్లో చరవాణిలో చూసుకోవచ్చు. ఇందులో భాగంగా విద్యుత్తు సంస్థ తమ వినియోగదారుల చరవాణి సంఖ్యలను సేకరించే పనిలో నిమగ్నమైంది. వినియోగదారుల గుర్తింపు కోసం ఆధార్ సంఖ్యలను కూడా సేకరించి నిక్షిప్తం చేయనుంది. ఈ అనువర్తనం వల్ల కలిగే ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

విద్యుత్తు సరఫరాలో సమస్యలున్నప్పుడు.. సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేయడం సహజం. గతంలో దినపత్రికల ద్వారా ఈ సమాచారాన్ని వినియోగదారులకు అందించేవారు. ఇకపై ఈ పద్ధతికి చరమగీతం పాడనున్నారు.

- ఊర్జమిత్ర యాప్ ద్వారా విద్యుత్తు సరఫరాలో అంతరాయం గురించి తెలుసుకోవచ్చు.
- కొత్త వ్యవసాయ కనెక్షన్, లేదా పారిశ్రామిక అవసరాల కోసం దరఖాస్తు చేసుకునే క్రమంలో ఆ ఫీడర్ సామర్థ్యం ఎంతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు పొందుపరుస్తారు.
- దరఖాస్తు అందగానే అధికారులు సామర్థ్యాన్ని నిర్ధరించి కనెక్షన్ అమర్చే విషయాన్ని ఆలోచిస్తారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు ఎంత సేపు సరఫరాను నిలిపివేస్తారనే విషయాన్ని ఆయా ఫీడర్ల వారీగా వినియోగదారుల చరవాణి సంఖ్యకు ముందే అందించనున్నారు. అందుకనుగుణంగా వినియోగదారులు ఏర్పాటు చేసుకుంటారని అధికారులు భావిస్తున్నారు.



చరవాణిలో ఊర్జమిత్ర యాప్ ముఖచిత్రం



యాప్‌లో ఫీడర్ల వారీగా సమాచారం

ఇలా డౌన్‌లోడ్ చేసుకోవాలి..

స్మార్ట్ ఫోన్‌లో గూగుల్ స్టోర్స్ మీట నొక్కి అందులో 'యూఆర్‌జేఏఎమ్ఐటీఆర్ఏ' అనే అక్షరాలు నొక్కితే యాప్ కనిపిస్తుంది. దాన్ని ఇన్‌స్టాల్ చేసుకోవడమే తరువాయి అందులో నాలుగు రకాల పేజీలుంటాయి. అందులో మన రాష్ట్రం సహా, జిల్లా, పంపిణీ ప్రాంతం వివరాలతో పాటు కనెక్షన్ నెంబరును పొందుపరిస్తే విద్యుత్ సేవలు అరచేతిలో ఇమిడిపోతాయి.

అంతరాయాల విషయాలు తెలిసిపోతున్నాయి



విద్యుత్తు సరఫరాలో అంతరాయాలకు సంబంధించిన వేళలు ఊర్జమిత్ర యాప్ ద్వారా చరవాణికి అందుతుండటంతో ఇబ్బందులు దూరమయ్యాయని చెన్నూరు పట్టణానికి చెందిన రైతు మానిశెట్టి శ్రీనివాస్ అంటున్నారు. గతంలో అంతరాయం చోటుచేసుకుంటే కూలీ పనులు మాట్లాడుకున్న తమకు ఎంతో నష్టం కలిగేదని చెప్పారు. కూలీలను మాట్లాడుకున్నాక విద్యుత్తు సరఫరా ఉన్నా లేకున్నా వారికి డబ్బులు చెల్లించాల్సి వచ్చేదని చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయ సాగుకు అందిస్తున్న విద్యుత్తు సరఫరా వేళలను ముందుగానే తెలుసుకుంటున్నామని.. దీంతో సమయం, ధనం ఆదా అవుతుందని చెప్పారు.

చరవాణి సంఖ్యలను సేకరిస్తున్నాం



- నాగేశ్వర్‌రావు, డీఈ విద్యుత్తుశాఖ, మంచిర్యాల

విద్యుత్తు సరఫరా విషయంలో మరింత పారదర్శకతకు దోహదపడే వ్యవస్థ ఇది. వినియోగదారుల ఆధార్, చరవాణి సంఖ్యలను సేకరించే ప్రయత్నాల్లో ఉన్నాం. త్వరలోనే ఇది వినియోగంలోకి రానుంది. విద్యుత్తు సరఫరా విషయంలో ఎంత పారదర్శకంగా ఉంటున్నా అప్పుడప్పుడు మా సిబ్బందిపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ యాప్‌తో ఆ సమస్య తీరనుంది. జిల్లాలో ఇంకా చాలా మంది తమ చరవాణి నెంబరును అనుసంధానం చేసుకోలేదు. ప్రతి ఒక్కరూ చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఈ యాప్‌తో విద్యుత్తు సరఫరా తీరు, నిర్వహణ తదితర విషయాలను ఎక్కడి నుంచైనా తెలుసుకునే వీలు కలుగుతుంది.

ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది



- ఈశ్వర్, అంతర్జాల నిర్వాహకుడు, చెన్నూరు

విద్యుత్తు సంస్థ ప్రవేశపెట్టిన నూతన యాప్ వినియోగదారులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుంది. విద్యుత్తు సరఫరాలో చోటుచేసుకుంటున్న అంతరాయాలకు సంబంధించిన వివరాలు వినియోగదారులకు ముందే అందితే ఎలాంటి ఆందోళన ఉండదు. విద్యుత్తు కనెక్షన్లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకునే వెసులుబాటు ఉన్నందున అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. కనెక్షన్లు అమర్చే విషయంలో విద్యుత్తు సిబ్బంది వినియోగదారులను పెట్టే ఇబ్బందులు సైతం తగ్గుతాయి. కార్యాలయాల చుట్టూ తిరగకుండా యాప్ వినియోగం ద్వారా విలువైన సమయం వృథా కాదు.

పేద విద్యార్థుల చదువులకు పెద్దపీట



బోథ్ గురుకుల కళాశాలలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే బాపురావ్

ఎంపీ గోడం నగేష్

బోథ్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులకు పెద్దపీట వేస్తోందని జిల్లా ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే రాఠోడ్ బాపురావ్ అన్నారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో అధనపు గదులు, ప్రయోగశాలల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4.15 కోట్ల నిధులతో చేపట్టబోయే పనులకు భూమి పూజ చేశారు. కళాశాల ఆవరణలో శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ నిధులతో 12 అదనపు గదులు, 3 ప్రయోగశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణలత, తెరాస జిల్లా ఉపాధ్యక్షుడు జివి.రమణ, మార్కెట్ ఛైర్మన్ నల్ల శారదరెడ్డి, ఎంపీపీ గంగుల లక్ష్మి, జడ్పీటీసీ బండారు సాయమ్మ, సొసైటీ ఛైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపీపీలు ఆప్క కిషన్, ముత్యంరెడ్డి, భోజారాం, రుక్మన్‌సింగ్, రాజేశ్వర్‌రెడ్డి, డా.సురెందయర్‌యాదవ్, కె.వెంకటరమణ, వెంకటేష్, జగన్‌రెడ్డి, నారాయణరెడ్డి, మల్లేష్, మురళీధర్‌రెడ్డి, ఎమ్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల జలపాతాన్ని సందర్శించిన జేసీ

నేరడిగొండ, న్యూస్‌టుడే: నేరడిగొండ మండల కేంద్రానికి 12 కి.మీ దూరంలో ఉన్న కుంటాల జలపాతాన్ని శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా సంయుక్త కలెక్టర్ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కుంటాల జలపాతం నిండు కుండలా తలపిస్తోంది. కొండ కోనల నడుమ సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో ఆకర్శించిందని, చుట్టూ ఉన్న పచ్చని అటవీ అందాల మధ్య, నీటితో కళకళలాడుతూ, జాలువారె జలధారలను చూసి మైమరచిపోయామని ఆయన చెప్పారు. జలపాతం వద్ద సౌకర్యాల కల్పనకు సహకరిస్తానని పేర్కొన్నారు. జలపాతం వద్ద ప్రమాదాల నివారణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వర్షంతో ఉప్పొంగిన దిగువ వంతెనలు



బేల అశోక్‌నగర్ ప్రధాన కాలువ పూడిను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

బేల, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి సమయంలో కురిసిన కురిసిన వర్షంతో మణియార్‌పూర్, దహిగావ్ దిగువ వంతెనలు ఉప్పొంగిపొర్లాయి. శనివారం 11 గంటల వరకు ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నూతన వంతెనలు నిర్మించాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. బేల మండల కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో భారీ వర్షపు నీరు నిలిచి ఇళ్లలో ప్రవేశించాయి. ప్రధాన మురుగు కాలువ పూడిక చెత్తతో పేరుకుపోవడంతో పరిస్థితి నెలకొంది. సర్పంచి మస్కే తేజారావు స్పందించి జేసీబీతో పూడిక తీయించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి కాలువలను శుభ్రం చేశారు. ఆతర్వాత ఇంద్రనగర్ కాలనీల్లో పూడికను తొలగించారు. కారోబార్ గజాజన్ పనులను పర్యవేక్షించారు. .




మణియార్‌పూర్ దిగువ వంతెన పై నుంచి పారుతున్న వరదనీరు

అమ్మవారి అభిషేకానికి అర్చకుల గైర్హాజరు

పనితీరు మార్చుకోవాలని ఆదేశాలు జారీ చేసిన ఆలయ ఈవో

బాసర, న్యూస్‌టుడే : తమ వ్యవహారశైలితో నిత్యం వివాదాలు చుట్టుముట్టినా బాసర సరస్వతీ ఆలయ అర్చకుల తీరు మారటం లేదు. తాజాగా శుక్రవారం అమ్మవారి అభిషేక కార్యక్రమానికి పలువురు అర్చకులు హాజరుకాకపోవటం ఆలయంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రతిరోజూ ముగ్గురు అర్చకులు అభిషేకానికి హాజరుకావాల్సి ఉండగా అందరు హాజరుకావటం లేదు. తమ వీలును బట్టి ఒకరిద్దరు అర్చకులు వచ్చి అభిషేకాన్ని ముగిస్తున్నారనే అరోపణలున్నాయి. తాజాగా వినాయకచవితి రోజు అభిషేక కార్యక్రమానికి ఒక అర్చకుడు హాజరుకాకపోగా మరొకరు కార్యక్రమానికి వచ్చి పూజ మధ్యలో వెళ్లిపోయారు. స్థానాచార్య ఒక్కరే అభిషేకపూజ, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకుల గైర్హాజరు విషయం తెలిసిన ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి పనితీరు మార్చుకోవాలని ఆలయ వైదిక సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమిస్తామని ఆదేశాలు జారీ చేశారు.



Sri Gnana Saraswati Devasthanam
Basar (V&M), Nirmal Dist

CIRCULAR

Date: 25.08.2017

ఆలయ వైదిక సిబ్బందికి ఈవో జారీచేసిన ప్రకటన

జూనియర్ ఇంటర్
స్టడీప్లాన్
వృక్షశాస్త్రం



ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంద్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్క స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.


రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంద్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్షశాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer
- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!



✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది

– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?

రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?

లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్కల్

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)



అక్షరాలా బొమ్మ



క్రీడలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి

జిల్లా ఉపవిద్యాధికారి రఠోడ్ శ్యాంరావు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: క్రీడల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని జిల్లా ఉప విద్యాధికారి రాఠోడ్ శ్యాంరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గజిటెడ్ నెం.1 పాఠశాలలో జిల్లా జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-19 రోప్‌స్కిప్పింగ్, కబడ్డి బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. కాలనీ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్‌తో కలిసి పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల ఉత్సాహం పెరిగి చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉంటారని వివరించారు. కాలనీ కౌన్సిలర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు కళాశాల స్థాయికి వచ్చేసరికి ఆటలకు దూరమవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి బాబురావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సలీమొద్దిన్, పెటా సంఘం అధ్యక్షుడు పార్థసారథి, ఎస్జీఎఫ్ కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, పోటీల కన్వీనర్ హరిచరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రపాల్, సాయికుమార్, అమర్, ప్రతాప్, సాయి, అఖిల్, శ్రీనిత్య పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఉప విద్యాధికారి శ్యాంరావు



కబడ్డీ ఆడుతున్న బాలికలు

వరద బాధితులకు విరాళాల సేకరణ

ఇచ్చోడ, న్యూస్‌టుడే: బీహార్, అస్సాం, బెంగాల్ రాష్ట్రాల్లో వరద ప్రాంతాల బాధితులకు ఆర్థిక సహాయం చేయడానికి ఇచ్చోడలో ఇస్లామిక్ యూనిట్ ఆర్గనైజేషన్(ఎస్ఐఓ) ఇచ్చోడ యూనిట్ వారు శనివారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మార్కెట్‌లో విరాళాలు సేకరించారు. మానవతావాదంతో అందరూ ముందుకొచ్చి సహాయం చేయాలని కోరారు. వరద బాధితులకు రూ.20 వేలు జమ చేసి పంపించారు. కార్యక్రమంలో ఎస్ఐఓ యూనిట్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె. ఖలీల్, జాహెద్, నోమిన్, సాజిద్, రిజ్వాన్, అల్లు తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న ఎస్ఐఓ యూనిట్ సభ్యులు



సమావేశమైన సంఘం నేతలు, బోధనేతర ఉద్యోగులు

బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని నాల్గవ తరగతి కాంట్రాక్టు, ఏఎన్ఎం, అకౌంటెంట్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యం రఘు పేర్కొన్నారు. శనివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని కేజీబీవీల్లో బోధనేతర సిబ్బంది గత 12 ఏళ్లుగా పనిచేస్తున్నారని చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగ భద్రత కూడా లేదని వివరించారు. పిల్లల సంక్షేమాన్ని కాంక్షిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సమావేశానికి హాజరైన ఐటీడీఏ డైరెక్టర్ బాపురావు సమస్యను స్థానిక మంత్రి దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ కుడిమెత రేణుక, తుడుందెబ్బ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తిరుపతి, నేతలు అశోక్, మారుతి, శివాజీ, సంఘం నేతలు నాగు, దివ్య, త్రివేణి, అరుణ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



మొక్రా(కె)లో డిజే సంగీతం లేకుండా భజన నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్థులు

డీజే సంగీతం వద్దు.. హరినామ భజనే ముద్దు

ఇచ్చోడ: ఇచ్చోడ మండలంలోని మొక్రా(కె) గ్రామంలోని వినాయకులను మట్టి విగ్రహాలే ప్రతిష్ఠించడమే కాకుండా ఉత్సవాల్లో డీజే సంగీతాన్ని పెట్టకుండా కేవలం భజన సంకీర్తనలు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. డీజే సంగీతం వద్దు హరినామ భజనే ముద్దు అని నినాదాలు చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గాడ్గె సుభాష్ ఆధ్వర్యంలో గ్రామస్థులు వినాయక మండపం వల్ల ప్రత్యేక పూజ జరిపి ప్రతిజ్ఞ చేశారు. హరిభక్త పారాయణ్ నారాయణ్‌మహరాజ్ సూచన మేరకు నవరాత్రులు హరినామ సంకీర్తనలతో పాటు నిమజ్జనం రోజున సామూహిక భజనలతో శోభాయాత్ర నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచి సంజీవ్, తిరుపతి పాల్గొన్నారు.

'బెదిరింపులు మానుకోవాలి'

జైనథ్, న్యూస్‌టుడే: జైనథ్ మండలం జామిని గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెండు వరుసల రహదారి పనులను నిలిపివేసి ఊరి బయటి నుంచి బైపాస్ తీయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు కినక సురేష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఊరి బయటి నుంచి బైపాస్ తీయాలని ప్రజా ఫిర్యాదుల విభాగంలో జిల్లా పాలనాధికారికి వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలోనూ సమస్యను విన్నవించామన్నారు. దీనికి స్పందించి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈఈ కార్యాలయం నుంచి లేఖ వచ్చిందన్నారు. రహదారి పనులను ఆపకుండా గోడలు పగుల గొట్టండంటూ ఆదివాసీ ప్రజలను సదరు గుత్తేదారు బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారన్నారు. అధికారులు స్పందించి గుత్తేదారు బెదిరింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఊరి లోపలి నుంచే రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామ తీర్మానం జరిగిందని ఎంపీటీసీ సభ్యురాలు భర్త తిరుపతి మాట్లాడుతున్నారని వివరించారు. ఎవరిని పిలిచి తీర్మానం చేశారో చెప్పాలని, రహదారిపై ఎవరు ఉన్నారో చెప్పాలన్నారు. అధికారులు జోక్యం చేసుకొని బైపాస్ కోసం సహకరించాలని కోరారు.

30న గిరిజన డిగ్రీ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 30వ తేదీన తక్షణ ప్రవేశాలు(స్పాట్‌అడ్మిషన్లు) నిర్వహిస్తున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ టి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యార్థులు నిజ ధ్రువీకరణపత్రాలతో జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 12గంటల వరకు హాజరుకావాలని ఆయన కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈషా).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగాళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రిప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) –** ప్రాన్స్ తెంపుర & యెకిసొప్ప్ చికెన్ నూడుల్స్, **ఉ.9.30: గోరుముద్దలు –** టమాటో కోకోనట్ సూప్, **ఉ.11.00: బాబాయ్ హోటల్ –** వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, **ఉ.11.30: సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00: అతిథి** - ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా చెఫ్** - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, **మ.2.45: పదండి విందుకు –** ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ –** సఫేద్ చికెన్, **మ.3.30: మా ఊరి రుచులు –** బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, **సా.5.00: స్నాక్స్ –** బ్రెడ్ దహీ వడ, **రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) –** మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో –** అవకాడొ క్రిప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది? సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్-2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్త మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

హరితహారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు

మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఈసారి హరితహారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. రిమ్స్ వైద్య కళాశాల వసతి గృహాల ఆవరణలో ఏర్పాటు చేసిన సుశృత పండ్ల మొక్కల ఉద్యానవనంలో శుక్రవారం హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగిందన్నారు. మూడో విడత హరితహారంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 24 కోట్ల మొక్కలను నాటామని, అటవీ ఖాళీ స్థలాల్లో 40 కోట్లు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో ఇప్పటికే సీడ్ బాల్స్ వేసినట్లు తెలిపారు. అడవులు అభివృద్ధికి 2వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డి, ఆర్‌డీఓ సూర్యనారాయణ, రిమ్స్ సంచాలకుడు అశోక్, పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



రిమ్స్ వైద్య కళాశాల వసతి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన సుశృత ఉద్యానవనంలో మొక్కలు నాటుతున్న మంత్రి జోగు రామన్న

పంపుహౌజ్ పనులు వేగవంతం చేయాలి

జైనథ్: మండలంలోని గిమ్మ పంచాయతీ పరిధిలోని హత్తిఘాట్ గ్రామంలో నిర్మిస్తున్న పంపుహౌజ్, సబ్‌స్టేషన్ పనులను వేగవంతం చేయాలని మంత్రి జోగు రామన్న అన్నారు. పెన్‌గంగ నది సమీపంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను శుక్రవారం మంత్రి పరిశీలించారు. పని తీరును అధికారులను, స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. జనవరి వరకు పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సూచించారు. అనంతరం కోర్ట గ్రామంలో మాజీ సర్పంచి అశోక్, గూడలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ అత్త మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పెన్‌గంగ నీటిపారుదల శాఖ ఈఈ రమణారెడ్డి, తెరాస రాష్ట్ర కార్యదర్శి బాలూరి గోవర్ధన్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మద్దుల ఊషన్న, ఐటీడీఏ డైరెక్టర్ పెందూర్ దేవన్న, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తల్లెల చంద్రయ్య, నాయకులు జోగు ప్రేమేందర్, తోట రమేశ్, మార్చెట్టి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

కడెం జలాశయానికి వరద పోటు

వరదగేటు ఎత్తివేత

కడెం, న్యూస్‌టుడే: కడెం జలాశయానికి రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు భారీగానే వస్తోంది. దీంతో అధికారులు శుక్రవారం ఉదయం ఒక వరద గేటును ఎత్తారు. అదనంగా వస్తున్న నీటిని గోదావరికి విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 700 అడుగులు కాగా శుక్రవారం ఉదయం 698.6 అడుగులకు నీరు చేరుకున్నాయి. ఎగువనుంచి ఆరువేల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. శనివారం ఉదయం నుంచి ఆరువేల క్యూసెక్కుల వరకు వరద కొనసాగగా అదేస్థాయిలో కిందికి వదిలారు. సాయంత్రానికి ఇన్‌ఫ్లో వెయ్యి క్యూసెక్కులకు తగ్గిపోయింది. నీటిమట్టం 698.050 అడుగులకు తగ్గించారు. అనంతరం గేటును మూసేశారు. అదనంగా వచ్చే వరదను గోదావరిలోకి వదిలేస్తామని అధికారులు తెలిపారు. ఈఈ వెంకటేశ్వర్ రావు, జేఈ శ్రీనాథ్ తదితరులు జలాశయం వద్దే వరద నీటి రాకడను లెక్కిస్తూ సిబ్బందితో అప్రమత్తంగా ఉంటున్నారు. కింది ప్రాంత అధికారులకు ఎప్పటికపుడు సమాచారాన్ని చేరవేస్తూ గోదావరి పరివాహక గ్రామాలప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జలాశయం కుడి, ఎడమ(ప్రధానకాల్వ)లకు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.



వరదగేటు ఎత్తడంతో గోదావరిలోకి పరుగెడుతున్న నీరు

చీరలపంపిణీకి నోడల్‌అధికారులు

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: బతుకమ్మ పండగను పురస్కరించుకుని ప్రభుత్వం తరపున చీరల పంపిణీ కార్యక్రమానికి జిల్లాలో నోడల్ అధికారులను నియమించినట్లు పాలనాధికారి బుద్ధప్రకాష్‌ఎం.జ్యోతి పేర్కొన్నారు. శనివారం సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి.సింగ్ బతుకమ్మ చీరల పంపిణీపై జిల్లాలవారీగా దూరదృశ్యసమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాపరిస్థితిని పాలనాధికారి ఆయనకు వివరించారు. జిల్లావ్యాప్తంగా 2,29,169మందిని అర్హులుగా గుర్తించామని తెలిపారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిలో నోడల్‌అధికారులను నియమించి గ్రామసమాఖ్యసభ్యుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంయుక్త పాలనాధికారి కె.కృష్ణారెడ్డి, డీఆర్‌డీవో రాజేశ్వర్‌రాథోడ్, ఆర్డీవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న పాలనాధికారి, జేసీ ఇతరులు



అండర్-14 జిల్లా జట్టు



అండర్-17 జిల్లా జట్టు

అండర్-14, 17 ఫుట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-14, 17 ఫుట్‌బాల్ ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సమాఖ్య జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ ఎంపిక చేశారు. ముగింపు కార్యక్రమానికి వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరెడ్డి పార్థసారథి, ఎన్.హరిచరణ్ మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలని, సమయం తక్కువ ఉన్నందున వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించే శిక్షణ శిబిరంలో తీవ్రంగా సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు డా.ఎం.డి.ఖాసిం, వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్.ఎన్.శాస్త్రి, సీనియర్ క్రీడాకారులు అర్షద్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్-14 జిల్లా జట్టు: తొడసం సునిల్, మడావి సంజు, హిరకుమ్ర నితీన్, జుగునక శంకర్, షేక్ మహమ్మద్ సోహేల్, సయ్యద్ అఫ్రాన్ అలీ, కొడప రాము, దుర్వ అక్షయ్‌కుమార్, కినక గణేష్, బాపురావు, చాకటి ఆకాశ్, పెందూర్ దేవ్‌రావు, అనక రాజశేఖర్, మహమ్మద్ ముదస్సిర్ అహ్మద్, పెందూర్ సాయికిరణ్, ఆత్రం సూరజ్, దుర్వ పవన్, ఓవైఎస్ అహ్మద్.

అండర్-17 జిల్లా జట్టు: సిడాం మోలాంటి, షోయబ్ కమ్రాన్, అర్క ఎత్మరావు, సిడాం పరుశురాం, కుమ్ర హన్మంత్‌రావు, ఉయిక ఉదయ్‌కిరణ్, కనక విసన్‌రావు, వెడ్మ నందు, కుమ్ర నవీన్, ఆడే రామేశ్వర్, కోవ కళ్యాణ్, మడావి సునిల్, కొట్నాక శ్యాంరావు, సుఫియాన్, దుర్వ అవినాశ్, కుమ్ర జయరాం, హమ్దన్-బిన్-అబ్రార్, సుర్పం భీంరావు.

'హెచ్‌సీఏ తెలంగాణ జిల్లాల్లో తలదూర్చొద్దు'

'ఎదులాపురం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) వారు తెలంగాణ జిల్లాల్లో తలదూర్చవద్దని, వారు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కావాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరోత్తంరెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ 70 ఏళ్లుగా హెచ్‌సీఏ వారు ఏ క్రీడాకారులను ఆడించలేదన్నారు. ఇప్పుడు కొత్తగా మొయిన్‌ఉద్దీన్ గోల్డ్‌కప్‌లో క్రీడాకారులను ఎంపిక చేయకుండా నేరుగా నామమాత్రపు క్రీడాకారులను తీసుకున్నారని ఆరోపించారు. వీరు ఓడిపోతే తెలంగాణ క్రీడాకారులకు అవకాశం ఇవ్వకుండా చేయాలనే దురుద్దేశంతోనే ఇలా చేస్తున్నారని విమర్శించారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో శిక్షణను సైతం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ న్యాయసలహాదారుడు వై.సంజయ్‌రెడ్డి, సభ్యులు ఓంప్రకాష్, అరుణ్, శ్రావణ్‌కుమార్, కిరీటి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరోత్తంరెడ్డి

నేడు కవి సమ్మేళనం

ఏసీసీ, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ.పట్వర్ధన్, దండనాయకుల వామన్‌రావు శనివారం తెలిపారు. ఉదయం 10:30 గంటలకు స్థానిక రైల్వే వంతెన వద్ద ఉన్న సరస్వతి శిశుమందిర్‌లో జరిగే ఈ కార్యక్రమంలో 'నా గీత ప్రస్థానం' అనే అంశంపై ధర్మపురికి చెందిన గొల్లపల్లి రాంకిషన్ ప్రసంగం ఉంటుందన్నారు. కవులు, కళాకారులు, సాహితీప్రియులు హాజరుకావాలని కోరారు.



జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌కు శాలువా కప్పి సన్మానిస్తున్న ఎస్సై పుల్లయ్య

జైనథ్ ఆలయంలో ఎస్పీ పూజలు

జైనథ్, న్యూస్‌టుడే: అతి ప్రాచీన జైనథ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని శనివారం ఆదిలాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారి మెట్టు శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ధీరజ్‌కుమార్ పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఎస్పీ ఆలయ ప్రాశస్త్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఎస్సై శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఆలయ వైస్ ఛైర్మన్ కొడిచెర్ల లస్మన్న, ఎస్సై పుల్లయ్య ఉన్నారు.